# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 12 | సంచిక : 225 | సోమవారం 06-01-2025 | పేజీలు : 12 | వెల-6


## ఉత్తరాంధ్రకు వైసీపీ ఐదేళ్లలో ఏం చేసింది?

విశాఖ స్టీల్ ప్లాంట్ పై

తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

ఉత్తరాంధ్రకు ఐటీ కంపెనీలు తీసుకువస్తాం

గిరిజనులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు

దేశంలో ఏ రాష్ట్రంలో ఇంత పెన్షన్ ఇవ్వడం లేదు

మంత్రులందరం కలిసికట్టుగా పనిచేస్తున్నాం

వైసీపీ హయాంలో సీఎం సతీమణి కోసం క్యాంప్ ఆఫీసు చాలా వింతగా ఉంది

వైసీపీ కుంభకోణాలపై త్వరలోనే యాక్షన్!

ప్రజలందరూ కలిసి ప్రధాని రోడ్ షో, బహిరంగ సభను విజయవంతం చేయాలి



విశాఖపట్నం చీఫ్ బ్యూరో జనవరి 5 నంది పత్రిక

ఉత్తరాంధ్ర కోసం ఐదేళ్లలో వైసీపీ చేసిందేమీ లేదని, కనీసం రైల్వే జోన్ కు భూమి కూడా ఇవ్వలేదని, ఒక్క ఐటీ కంపెనీ తీసుకురాలేదని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో విశాఖ కలెక్టరేట్ లో సమీక్ష అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ఈ రోజు

-మిగతా2లో

## డిప్యూటీ సీఎం భట్టికి తప్పిన పెను ప్రమాదం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటనలో అపశృతి

వరంగల్ వెళ్తున్న భట్టి విక్రమార్క కాన్వాయ్‌లోని

పోలీస్ వాహనం అదుపుతప్పి బోల్తా

జనగామలోని పెంబర్తి కళాతోరణం వద్ద పోలీసు వాహనం బోల్తా

జనగామ ఎస్ఐ చెన్నకేశవులు, డ్రైవర్లకు స్వల్ప గాయాలు

ప్రాణాపాయం తప్పడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు 2లో



### మా నాన్న నర్సిరెడ్డి ఎన్నో పోరాటాలు చేశారు... ప్రభుత్వానికి ఆయన పేరు గుర్తుకురాలేదా?: డీకే అరుణ

పాలమూరు ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు ఎందుకన్న డీకే అరుణ

ప్రాజెక్టు కోసం జైపాల్ రెడ్డి చేసింది ఏముందని ప్రశ్న

జిల్లా కోసం తన తండ్రి, సోదరుడు ప్రాణాలు అర్పించారని వెల్లడి

-మిగతా2లో





# ఏడాదిలో 55,143 కొలువులు

## ఇది దేశంలోనే రికార్డు

మార్చి 31లోగా గ్రూప్-1 నియామకాలు పూర్తి

జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ

కష్టంతో పాటు కమిట్మెంట్ ఉంటేనే విజయం వరిస్తుంది

కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించేది యువత భవిష్యత్ కోసమే

బీహార్ స్ఫూర్తిగా తెలంగాణ సివిల్స్ అభ్యర్థులకు ప్రోత్సాహకాలు

రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం

చెక్కుల పంపిణీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ ప్రతినిధి నంది పత్రిక

రాష్ట్రంలో కాంగ్రెస్ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాదిలో 55,143 ఉద్యోగాలు ఇచ్చామని, ఇది దేశంలోనే రికార్డు అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గ్రూప్ 1పై కుట్రలన్నీ ఛేదించి పరీక్షలు నిర్వహించామని.. ఈ విషయంలో కోర్టులు ప్రభుత్వానికి అండగా నిలిచాయని

## అల్లు అర్జున్ కు మళ్లీ నోటీసులు..

సినీ హీరో అల్లు అర్జున్ కు పోలీసులు మరోసారి నోటీసులు అందజేశారు. ఆదివారం ఉదయం జూబ్లిహిల్స్ లోని అల్లు అర్జున్ నివాసానికి రాంగోపాల్ పేట పోలీసులు చేరుకున్నారు. హీరోను కలిసి నోటీసులు అందజేశారు. సంధ్య థియేటర్ తొక్కిసలాటలో రేవతి చనిపోగా, ఆమె కొడుకు శ్రీతేజ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఆ బాలుడిని త్వరలోనే పరామర్శిస్తానంటూ అల్లు అర్జున్ ఇటీవల పేర్కొన్నారు. శనివారం నాంపల్లి కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడంతో శ్రీతేజ్ ను పరామర్శించేందుకు వెళ్లే అవకాశం ఉందని పోలీసులు భావించారు. ఈ నేపథ్యంలోనే శ్రీతేజ్ ను పరామర్శించేందుకు కిమ్స్ కు రావొద్దని సూచిస్తూ రాంగోపాల్ పేట పోలీసులు అల్లు అర్జున్ కు నోటీసులు అందజేశారు. కాగా, రెగ్యులర్ బెయిల్ మంజూరు చేస్తూ కోర్టు విధించిన షరతులలో భాగంగా అల్లు అర్జున్ ప్రతీ ఆదివారం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ లో హాజరు కావాల్సి ఉంటుంది. ఈ రోజు ఆదివారం కావడంతో అల్లు అర్జున్ ఉదయం 10:30 గంటలకు చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు.




కిమ్స్ ఆసుపత్రికి రావొద్దంటూ నోటీసులు అందజేసిన రాంగోపాల్ పేట పోలీసులు

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్ చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ లో సంతకం చేసి వెళ్లిన పుష్ప

## విజయవాడలో హైందవ శంఖారావం సభ... డిక్లరేషన్ ప్రకటించిన వీహెచ్ పీ

వీహెచ్ పీ ఆధ్వర్యంలో కేసరపల్లి వద్ద

భారీ ఎత్తున హిందూ సభ 2లో

లక్షలాదిగా తరలివచ్చిన ప్రజలు

హాజరైన చినజీయర్ స్వామి, గణపతి సచ్చిదానంద స్వామి తదితరులు




# విజయవాడలో కలకలం

ఇంట్లో నుంచి బయటకు వెళ్లి

తిరిగిరాలేదంటున్న తల్లిదండ్రులు

స్థానిక పాఠశాలలో ఆరో తరగతి

చదువుతున్న బాలికలు

పోలీసులను ఆశ్రయించిన తల్లిదండ్రులు...

ఆరు బృందాలుగా ఏర్పడి గాలిస్తున్న పోలీసులు

2లో




విజయవాడలో ఇద్దరు బాలికలు కనిపించకుండా పోవడంతో కలకలం రేగింది. ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన బాలికలు ఎంతకూ తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తమ పిల్లలను వెతికి తీసుకురావాలంటూ కన్నీటితో పోలీసులను ప్రాధేయపడుతున్నారు. దీంతో కనిపించకుండా పోయిన బాలికల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. సీసీటీవీ పుటేజీల సాయంతో బాలికలు ఎక్కడికి వెళ్లారనేది గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.

# ఉత్తరాంధ్రకు వైసీపీ ఐదేళ్లలో ఏం చేసింది?

ఉత్తరాంధ్ర ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటుచేసుకున్నాం. 8వ తేదీన ప్రధానమంత్రి గారు ఆంధ్ర రాష్ట్రానికి వస్తున్నారు.

అందులో భాగంగా సుమారు కిలోమీటర్ వరకు రోడ్ షో ఉంటుంది. దీనితర్వాత అనేక అభివ ృద్ధి కార్యక్రమాలకు ప్రధానమంత్రి గారు శంకుస్థాపన చేస్తారు. 2014 నుంచి ఎన్డీయే ప్రభుత్వ నినాదం ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని-అభివ ృద్ధి వికేంద్రీకరణ. ఇందులో భాగంగా దాదాపు ఐదు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్ కు శంకుస్థాపన చేస్తున్నాం. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ.. దాదాపు రూ.70వేల కోట్ల పెట్టుబడితో ఉత్తరాంధ్రలో ప్లాంట్ రాబోతోంది. నెల్లూరుకు వచ్చేసరికి చెన్నై-విశాఖ ఇండస్ట్రియలన్ కారిడార్ లో క్రిస్ సిటీ క ృష?పట్నంలో కేంద్ర ప్రభుత్వం నోడ్ శాంక్షన్ చేసింది. నిధులు కూడా కేటాయించారు. ఆ నోడ్ వల్ల పెట్టుబడులు, లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయి. ఈ నోడ్ కు కూడా శంకుస్థాపన చేస్తారు. పలు జాతీయ రహదారులను నిర్మించడం జరుగుతుంది. సుమారు రూ.5వేల కోట్లు ఖర్చుపెట్టి కొత్త ప్రాజెక్టులు చేపట్టనున్నాం. ఇప్పటికే పూర్తైన ప్రాజెక్టులను ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు. రైల్వే జోన్ అందరి కల. జోనల్ హెడ్ క్వార్టర్ విశాఖలో ఉండాలని ఉత్తరాంధ్ర ప్రజలు కోరుకుంటున్నారు. గత ప్రభుత్వం కనీసం భూమి కూడా కేటాయించలేదు. దీనివల్ల ఆలస్యమైంది. భూమి మన ప్రభుత్వం కేటాయించింది. హెడ్ క్వార్టర్ ఏర్పాటుచేసేందుకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. ఇవేకాకుండా పలు రైల్వేకు సంబంధించిన పలు అభివ ృద్ధి కార్యక్రమాలకు కూడా ప్రధానమంత్రిగారు శంకుస్థాపన చేయనున్నారు.

**ప్రధాని రోడ్ షో ను డబుల్ సక్సెస్ చేయాలి**

అన్ని ప్రాంతాల సమగ్రాభివ ృద్ధి కోసం ఎన్డీయే ప్రభుత్వం క ృషిచేస్తోంది. బహిరంగ సభను ప్రజలందరూ విజయవంతం చేయాలని కోరుతున్నాం. చిలకలూరిపేటలో గతంలో బహిరంగ సభ ఏర్పాటుచేశాం. అది బంపర్ సక్సెస్ అయింది. విజయవాడలో రోడ్ షో చేశారు. అది కూడా సక్సెస్ అయింది. ఇది కూడా డబుల్ సక్సెస్ చేయాలనే తపనతో పనిచేస్తున్నాం. ప్రజలు కూడా స్వఛ్ఛందంగా తరలివచ్చి ప్రధాని అండగా నిలబడాలి. గత బడ్జెట్ లో కూడా ఏపీకి ప్రత్యేక కేటాయింపులు చేశారు. దారితప్పిన రాష్ట్రాన్ని సరైన దారిలో పెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఇప్పటికే చాలా అప్పులపాలయ్యాం. వడ్డీ కట్టేందుకే అవస్థలు పడుతున్నాం. కేంద్ర సహకారం చాలా అవసరం. పోలవరానికి రూ.2వేలకోట్ల నిధులు ఇచ్చారు. నిర్వాసితులకు దాదాపు రూ.900 కోట్లు విడుదల చేశారు.

**ఉత్తరాంధ్రకు వైసీపీ ఐదేళ్లలో ఏం చేసింది?**

ప్రస్తుత పెట్టుబడుల ద్వారా దాదాపు లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ కు ఆర్థిక ఇబ్బందులు ఉన్నమాట వాస్తవం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం అందిస్తున్నాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదు. తప్పుడు ప్రచారాలు మానుకోవాలి. వైసీపీ ఫేక్ పార్టీ. ఉత్తరాంధ్రకు వైసీపీ ఐదేళ్లలో ఏం చేసింది? కనీసం రైల్వే జోన్ కు భూమి కూడా ఇవ్వలేదు. ఒక్క ఐటీ కంపెనీ తీసుకురాలేదు. ఉన్న కంపెనీలు వెళ్లిపోయాయి. టీసీఎస్ మేం తీసుకువచ్చాం. రుషికొండ తప్ప వైసీపీ హయాంలో ఉత్తరాంధ్రకు చేసిందేమీ లేదు. మేం డేటాసెంటర్ తీసుకువస్తే మహారాష్ట్రకు తరిమేశారు. లులూ తరిమేశారు. హెచ్ఎస్ బీసీ మూతపడింది. కియా పరిశ్రమను చంద్రబాబు గారు తీసుకువస్తే.. ఆత్మలతో మాట్లాడే జగన్ రెడ్డి.. వైఎస్ తీసుకువచ్చారని దుష్ప్రచారం చేశారు. టీసీఎస్ విషయంలో కూడా ఇంతే. హుద్ హుద్, తిత్లీ తుఫాను, విజయవాడ వరదల సమయంలో సాయం ప్రకటించిన జగన్ రెడ్డి.. ఆ నిధులు ఎక్కడ ఖర్చు చేశారో చెప్పాలి. రాష్ట్ర సమగ్రాభివ ృద్ధి మా నినాదం. విశాఖను ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దుతాం.

**దేశంలో ఏ రాష్ట్రంలో ఇంత పెన్షన్ ఇవ్వడం లేదు**

సీపీఎస్ రద్దు, సంపూర? మద్యపాన నిషేధం చేస్తామన్న జగన్ రెడ్డి ఎందుకు చేయలేదు? వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచేందుకు ఐదేళ్ల సమయం తీసుకున్నారు. మేం అధికారంలోకి వచ్చిన మొదటి వంద రోజుల్లో వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచాం. దేశంలో ఏ రాష్ట్రంలో ఇంత పెన్షన్ ఇవ్వడం లేదు. అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించాం. దీపం పథకం అమలు చేస్తున్నాం. తల్లికి వందనం డేట్స్ ఇచ్చాం, రైతులకు ఇవ్వాల్సింది కూడా తేదీలు ప్రకటించాం. మత్స్యకారులకు ఇస్తున్నాం. మత్స్యకారులకు ఎందుకు బకాయిలు పెట్టారు, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఎందుకు పెట్టారు? స్కూల్ కిట్ కు వెయ్యి కోట్లు బకాయిలు పెట్టారు. అవన్నీ మేం చెల్లిస్తున్నాం. ఎన్టీఆర్ వైద్యసేవకు రూ.1800 కోట్లు బకాయిలు పెడితే మేం చెల్లిస్తున్నాం. మేం పారిపోవడం లేదు. ప్రతి నెల రూ.4వేల కోట్ల డెఫిసిట్ తో బడ్జెట్ నడుస్తోంది. జీతాలు ఇవ్వడానికి ప్రభుత్వం ఇబ్బందులు పడుతోంది. కేంద్రం సహకారంతో నెట్టుకుని వస్తున్నాం. టైం పడుతుంది. వైసీపీ విధ్వంసం వల్లే ఇదంతా. పారిశ్రామిక వేత్తలను వైసీపీ ఇబ్బందులు పెట్టడంతో వారు పెట్టుబడులు పెట్టేందుకు భయపడుతున్నారు.

**ఉత్తరాంధ్రకు ఐటీ కంపెనీలు తీసుకువస్తాం**

మిలీనియం టవర్ లో టీసీఎస్ వస్తుంది. ట్రాన్సిట్ బిల్డింగ్ గా వినియోగిస్తారు. టీసీఎస్ సెంటర్ నిర్మాణం కోసం రెండు, మూడేళ్ల సమయం పడుతుంది. అప్పటివరకు ట్రాన్సిట్ గా తీసుకుని ఫేజ్-1లో రెండు వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తారు. వారికి భూములు కూడా చూపించడం జరుగుతుంది. ఐటీ కంపెనీలకు పెద్ద సెంటర్ కూడా నిర్మిస్తాం. పెద్దఎత్తున ఉత్తరాంధ్రకు ఐటీ కంపెనీలు తీసుకువస్తాం.

**గిరిజనులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు**

గిరిజనులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. అరకు కాఫీని రూ.300 కోట్ల నుంచి రూ.3వేల కోట్ల బ్రాండ్ కు తీసుకువెళ్తాం. గంజాయి నియంత్రణకు ప్రత్యేకంగా ఈగల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటుచేశాం. అదనంగా నిధులు కూడా కేటాయిస్తున్నాం. ప్లాంటేషన్ ను కట్టడి చేస్తాం. విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో డ్రగ్స్ వద్దు బ్రో నినాదంతో ముందుకు వెళ్తున్నాం.

**మంత్రులందరం కలిసికట్టుగా పనిచేస్తున్నాం**

బీసీల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం క ృషిచేస్తోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా సీఎస్, డీజీపీ, టీటీడీ ఈవో బీసీ సామాజికవర్గాలకు అవకాశం కల్పించాం. మంత్రులందరం కలిసికట్టుగా పనిచేస్తున్నాం. లోపాలు ఏవైనా ఉంటే ఓపెన్ గా మాట్లాడుకుంటున్నాం. వైసీపీది దుష్ప్రచారం మాత్రమే. మేం పరదాలు కట్టుకుని తిరగడం లేదు. జగన్ సెక్యూరిటీతో పోల్చుకుంటే చంద్రబాబు గారిది 30శాతమే.

**వైసీపీ హయాంలో సీఎం సతీమణి కోసం క్యాంప్ ఆఫీసు చాలా వింతగా ఉంది**

రుషికొండను ఏం చేయాలో మాకే అర్థం కావడం లేదు. రూ.700 కోట్లు దుర్వినియోగం చేశారు. పాత బిల్డింగ్ మరో రూ.300 కోట్లు. మొత్తం వెయ్యి కోట్లు వ ృథా అయ్యాయి. వైసీపీ హయాంలో సీఎం సతీమణి కోసం క్యాంప్ ఆఫీసు చాలా వింతగా ఉంది. ముఖ్యమంత్రి సతీమణి కోసం క్యాంప్ ఆఫీసు ఎప్పుడూ వినలేదు. దేశంలో కూడా ఎక్కడా లేదు. సజ్జల రామక ృష?రెడ్డి అటవీ భూముల ఆక్రమణ, మద్యం అంశంపై విచారణ జరుగుతోంది. వైసీపీ హయాంలో అన్ని కుంభకోణాలపైనా విచారణ జరుగుతోంది. త్వరలో యాక్షన్ ఉంటుందని నేను భావిస్తున్నా. వాలంటీర్ల కోసం జీవోను జగన్ రెడ్డి ఎందుకు రెన్యువల్ చేయలేదు?

**ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే బాధ్యత ఎన్డీయే ప్రభుత్వానిది**

పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.5వేల కోట్లు అవసరం. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే బాధ్యత ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటుంది. గత వైసీపీ ప్రభుత్వం చేతగానితనం వల్ల 5 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి దూరమయ్యారు. జూనియర్ కాలేజీలను పట్టించుకోలేదు. సాంఘిక సంక్షేమ హాస్టల్స్ ను పట్టించుకోలేదు. మేం ద ృష్టిపెట్టాం.

## యాగంటి వచనాల్లో అచ్చతెలుగు 'అధివాస్తవికత'!

తెలుగు పాట తొలినాళ్ళ రూపాలలో 'ఏల' ఒకటి. 'ఏల' అనే మాటకు 'శ ృంగారపు పాట' అని శబ్దరత్నాకరం అర్థం చెప్పింది. "ఏలలు పెట్టి పాడడం" అని పాల్కురికి సోమనాథుడు బసవ పురాణంలో చెప్పిన మాట ఒకటి ఉంది. "రెండేసి పాదములకో...

**యాగంటి వచనాల్లో అచ్చతెలుగు 'అధివాస్తవికత'!**

తెలుగు పాట తొలినాళ్ళ రూపాలలో 'ఏల' ఒకటి. 'ఏల' అనే మాటకు 'శ ృంగారపు పాట' అని శబ్దరత్నాకరం అర్థం చెప్పింది. "ఏలలు పెట్టి పాడడం" అని పాల్కురికి సోమనాథుడు బసవ పురాణంలో చెప్పిన మాట ఒకటి ఉంది. "రెండేసి పాదములకో, మూడేసి పాదములకో ఒకసారి ఏదో ఒక దేవుని పేరు రాగ క్రమమున ఉఛ్ఛరీస్తూ చదవడం యేలలుపెట్టి చదవడము" అని దానికి వివరణ. 'ఏలలు' పాడుకోవడానికి ఉద్దేశించినవే కాబట్టి, ఈ వివరణలోని 'చదువుట' అనే మాటను 'పాడుట' గానే అర్థం చేసుకోవచ్చు.

**ఈకలేని పక్షిపుట్టెరా.**

'యాగంటి వారి ఏల'ల లోనివి ఈ రెండు ఏల పదాలు. పాడుకోవడానికే ఉద్దేశించినవని చెప్పకనే తెలిసిపోతుంది. మాట లతో వరి?ంచి చెప్పలేని ఒక అధి వాస్తవ మార్మికత ఈ ఏలలలో ఉన్నదని కూడా చెప్పకనే తెలిసి పోతుంది. 'యాగంటిలింగా' అన్నది మూడవ పాదాంతంలో తప్పనిసరిగా ఇవ్వబడిన విశ్రాంతి. ఈ ఏల పదాన్ని పాడుకోవ డంలో మాటలకందని ఒక ఉప శమనం ఉంది. అలసిపోయిన మనసుకు ఇందులోని ఉపశ మనం ఎంతో హాయినిచ్చేదిగా ఉంటుందని అర్థమవుతుంది. మార్మికత స్థాయిని మరికాస్త ముందుకు తీసుకు వెళితే అధి వాస్తవిక మార్మికతగా రూపాంతరం చెందుతుందని పై ఏల లోని మాటలతో అర్థమౌతుంది. ఒక్కొక సమయంలో మనిషి పాడుకుని ఉపశమనాన్ని పొందడానికి, అర్థవంతమైన మాటల కంటే, మార్మికార్థం దాగి ఉన్నదిగా అనిపించే ఎవో కొన్ని మాటలతో ఒక పాట అవసరమౌతుందని, ఆలోచించే అవస రాన్ని మనిషి బుద్ధి ఆ సమయంలో కోరుకోదని, అందువలన లయబద్ధమైన అర్థంలేని మాటలు పాటగా ఉంటే చాలు మనిషి పాడుకుని త ృప్తిపడతాడని ఊహించిన వ్యక్తి ఈ పాటల స ృష్టికి కారకుడు. ఆ వ్యక్తి పేరు గార్లపాటి లక్ష్మణయ్య. ఈయన ఎప్పటివాడు అనే విషయంపై అభిప్రాయ భేధాలున్నప్పటికీ, కనీసం నాలుగైదు వందల సంవత్సరాలకు పూర్వుడని మాత్రం అందరూ ఒప్పుకు న్నారు. జానపద సాహిత్యంలో ఇలా అధివాస్తవిక మార్మికత కలిగిన మాటల కూర్పుతో యాగంటి ఏలలను, వచనాలను స ృష్టించిన ఈయన కర్నూలు జిల్లాలోని యాగంటి క్షేత్రంలో ఉన్న యాగంటి నంజేశ్వరుడికి అంకితంగా ఈ యాగంటి పదాలను చెప్పాడు. ఈయన ఇంటి పేరైన గార్లపాడు ఈయన నివాస స్థలం అనుకుంటే, అది కూడా కర్నూలు జిల్లాలోనే ఉంది. సంప్రదాయ సాహిత్యంలోని కావ్యాలలోలా, పైన చూపిన యాగంటి ఏలలోని భాష, అందులోని అంతః సూత్రం మరేదో భాషలోని రచనకు అనువాదమో, అనుకరణో కావడానికి ఎంతమాత్రమూ అవకాశం లేదు. ఇది అచ్చమైన తెలుగు ఊహ అన్నది సందేహం లేని మాట.

మామూలు మాటల్లో వివరించి చెప్పలేనంత అందాన్ని, కొన్ని సందరాలేలో, మాటలకు మార్మికత అలంకరించి చూపిస్తుంది. మాటలకు అలా వచ్చే సాధారణ మార్మికతకు మించిన మార్మికతను, అధివాస్తవికతలో ఆ మార్మికపు మాటలను ముంచి లయబద్ధం చేయడం వలన సాధించవచ్చునని, అలా సాధించడం వలన తయారైన రచన అధివాస్తవ మార్మికత (%ూబతీతీమఱశ్రీ--ఎవ్‌ఱఎఱంఎ%) అనదగిన ఒక అధిలౌకిక స్థితితో కూడినదై మరింత ఆశ్చర్యాన్ని, మైమరపును కలగజేస్తుందని తెలిపే ఉదాహరణలు యాగంటివారి కొన్ని వచనాల్లో కనపడ తాయి. పాశ్చాత్య దేశాలలో అధివాస్తవిక ఆలోచనా ధోరణి ఒక సాహిత్యోద్యమ రూపంలో 20వ శతాబ్దం పూర్వార్థంలో ఫ్రాన్స్‌లో వెలుగు చూసింది. యాగంటి ఏలలకు, వచనాలకు 15వ శతాబ్దం ప్రాంతంలోనే రూపకల్పన జరిగింది కాబట్టి, సాహిత్యంలో అధివాస్తవిక ఆలోచనా ధోరణి తెలుగు నేలపై ఆనాటికే మొదలైందని గట్టిగానే చెప్పవచ్చు.



పై గేయంలోని చివరి పాదంలో మాటలనుబట్టి ఇది యాగంటి గురుడైన గార్లపాటి లక్ష్మణయ్య రచనగా తెలుస్తుంది. గేయం మొదలైన దగ్గర నుండి ఒక్కొక్క పాదంలో ఒక్కొక అధివాస్తవిక చిత్రం కళ్ళముందు ప్రత్యక్షమౌతుంది. ముందు పాదంలోని అక్షర చిత్రం పూర్తిగా ఆకళింపుకు వచ్చి, అది కలిగించిన అబ్బురం అంతమవక ముందే, తరువాతి పాదంలో ఒక కొత్త చిత్రం కళ్ళముందు ప్రత్యక్షమై పాఠకుడి ఊహను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. అర్థం గురించి ఆలోచించే ప్రయత్నం చేసే లోపే, అర్థం గురించి ఆలోచించడం అంత అవసరమా? అనే ఆలోచన ఈ గేయంలోని పాదాలను చదువుతున్నప్పుడు ప్రతి పాదంలోనూ కలుగుతుంది. మొత్తం మీద ఈ గేయంలో ఉన్నది అనన్య సామాన్యమైన అధివాస్తవిక అందం!

సాల్వడార్ డాలి సర్రియల్ చిత్రాలకు మించినవిగా భావించదగిన అధివాస్తవిక అక్షర చిత్రాలు తెలుగు సాహిత్యంలోని యాగంటి వచనాలలో ఉన్నాయి. అధివాస్తవిక ధోరణిని అంతఃసూత్రంగా చేసుకుని కుంచెలతో బొమ్మలు వేసి డాలి ప్రపంచం వేపు వింతగా చూసి మెరిపిస్తే, మాటలతో అంతకు మించిన వింతలను అక్షర చిత్రాలుగా 15వ శతాబ్దం ప్రాంతాలకే తెలుగు జానపద సాహిత్యంలోని పై రచనలలో మలిచి చూపించడం జరిగింది. కానీ ఇవి కనీసం ఒక పుస్తకంగా కూడా ముద్రణ పొందక, చెన్నై లోని ప్రభుత్వ ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారంలో వ్రాతప్రతులుగా మూలన పడి ఉన్నాయి!

## విజయవాడలో కలకలం... ఇద్దరు బాలికలు మిస్సింగ్

బాలికలు ఇద్దరూ విజయవాడలోని స్థానిక పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నారని పోలీసులు తెలిపారు. బాలికల మిస్సింగ్ సమాచారంతో తొలుత స్థానికంగా గాలించినా ఫలితం లేకుండా పోయిందని వివరించారు. దీంతో బాలికల ఇళ్లకు సమీపంలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించామన్నారు. అయినప్పటికీ బాలికలు ఎటువైపు వెళ్లారనే విషయం తెలియరాలేదని చెప్పారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని గాలింపు ఉద్ధ ృతం చేసినట్లు పోలీసులు వివరించారు. సాధ్యమైనంత తొందరగా బాలికలను వెతికి పట్టుకునేందుకు ఆరు బ ృందాలుగా ఏర్పడి వెతుకుతున్నట్లు తెలిపారు. బాలికలను క్షేమంగా తల్లిదండ్రుల దగ్గరకు చేర్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు

## విజయవాడలో హైందవ శంఖారావం సభ... డిక్లరేషన్ ప్రకటించిన వీహెచ్ పీ

హిందూ ధర్మ పరిరక్షణ, దేవాలయాల విశిష్టతను కాపాడడం, ముఖ్యంగా ఆలయాలకు స్వయంప్రతిపత్తి కల్పించడం తదితర అంశాలే అజెండాగా నేడు విజయవాడ కేసరపల్లిలో హైందవ శంఖారావం సభ నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ (వీహెచ్ పీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సభకు లక్షలాదిగా తరలివచ్చారు.

చిన్నజీయర్ స్వామి, గణపతి సచ్చిదానంద స్వామి తదితర ఆధ్యాత్మికవేత్తలు ఈ సభకు హాజరై కీలక ప్రసంగాలు చేశారు. కాగా, ఈ హైందవ శంఖారావం సభలో వీహెచ్ పీ కీలక డిక్లరేషన్ ను ప్రకటించింది. చినజీయర్ స్వామి హైందవ శంఖారావం డిక్లరేషన్ ను అందరితో ప్రతిజ్ఞ చేయించారు.

**ఈ డిక్లరేషన్ లోని అంశాలు...**

ఆలయాలకు పూర్తి స్వయంప్రతిపత్తి ఇస్తూ చట్ట సవరణ చేయాలి

హిందూ దేవాలయాల ఆస్తులు, వ్యవస్థలపై దాడులు అరికట్టాలి

చట్టవిరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

వినాయకచవితి, దసరా వంటి ముఖ్య పండుగల సమయంలో ఆంక్షలు విధించడం తగదు

దేవాలయాల్లో పూజలు, ప్రసాదాలు, కైంకర్యాలు భక్తిశ్రద్ధలతో చేయాలి

హిందూ దేవాలయాల్లో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులను వెంటనే తొలగించాలి

హిందూ ధర్మం పాటించే వారినే ట్రస్టు బోర్డుల్లో సభ్యులుగా నియమించాలి

ట్రస్టు బోర్డుల్లో రాజకీయేతర ధార్మిక వ్యక్తులకు స్థానం కల్పించాలి

హిందూ దేవాలయాలకు సంబంధించిన ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చూడాలి

ఇప్పటికే అన్యాక్రాంతమైన ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకుని ఆయా ఆలయాలకు అప్పగించాలి

దేవాలయాల ద్వారా వచ్చే ఆదాయాన్ని ధార్మిక కార్యక్రమాలకే వినియోగించాలి

దేవస్థానాల ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు మళ్లించకూడదు

## డిప్యూటీ సీఎం భట్టికి తప్పిన పెను ప్రమాదం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు పెను ప్రమాదం తప్పింది. వరంగల్‌కు పర్యటనకు వెళ్తున్న ఆయన కాన్వాయ్‌లో పోలీస్ వాహనం అదుపుతప్పి బోల్తాకొట్టింది. జనగామ లోని పెంబర్తి కళాతోరణం వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో జనగామ ఎస్ఐ, చెన్నకేశవులు, డ్రైవర్లకు స్వల్ప గాయాలైనట్లు తెలుస్తోంది. అలాగే భట్టి విక్రమార్కకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. అందరూ ప్రాణాపాయం నుంచి తప్పించుకోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. గాయాలపాలైన వారిని ఆస్పత్రికి తరలించారు.

## మా నాన్న నర్సిరెడ్డి ఎన్నో పోరాటాలు చేశారు... ప్రభుత్వానికి ఆయన పేరు గుర్తుకురాలేదా?: డీకే అరుణ

పాలమూరు ప్రాజెక్టుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం జైపాల్ రెడ్డి పేరు పెట్టడాన్ని ఖండిస్తున్నామని బీజేపీ ఎంపీ డీకే అరుణ వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టు కోసం జైపాల్ రెడ్డి చేసింది ఏముందని ప్రశ్నించారు. కావాలంటే, నల్గొండ జిల్లాలో ప్రాజెక్టులకు జైపాల్ రెడ్డి పేరు పెట్టుకోవాలని సూచించారు.

"పాలమూరును సస్యశ్యామలం చేసేందుకు మా నాన్న నర్సిరెడ్డి ఎన్నో పోరాటాలు చేశారు. చిట్టెం నర్సిరెడ్డి పేరు ప్రభుత్వానికి గుర్తుకురాలేదా? సీఎం రేవంత్ రెడ్డికి చరిత్ర తెలియకపోయినా, మా నాన్న సేవలు సీనియర్ మంత్రులకు గుర్తులేవా? జిల్లా కోసం మా నాన్న, సోదరుడు ప్రాణాలు అర్పించారు" అని డీకే అరుణ పేర్కొన్నారు

## అయ్యప్ప సొసైటీలో ఐదంతస్తుల భవనం కూల్చివేస్తున్న హైడ్రా




మాదాపూర్ లోని అయ్యప్ప సొసైటీలో అక్రమంగా నిర్మించిన ఐదంతస్తుల భవనాన్ని హైడ్రా కూల్చివేస్తోంది. శనివారం ఈ భవనాన్ని పరిశీలించిన హైడ్రా చీఫ్ రంగనాథ్, ఇతర అధికారులు.. ఆదివారం ఉదయం భారీ బుల్డోజర్లతో వచ్చి కూల్చివేత పనులు ప్రారంభించారు. అయ్యప్ప సొసైటీలోని 100 ఫీట్ రోడ్ కు ఆనుకుని ఉన్న ఈ భవనం అక్రమ కట్టడమని హైడ్రాతో పాటు హైకోర్టు కూడా ఇప్పటికే నిర్ధారించింది. బిల్డింగ్ యజమానికి గతేడాదే నోటీసులు జారీ చేసినట్లు జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలోనే హైడ్రా అధికారులు ఆదివారం ఉదయం బిల్డింగ్ కూల్చివేత పనులు మొదలు పెట్టారు.

మరోవైపు, సోమవారం నుంచి హైడ్రాలో ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం కానుంది. ప్రతి సోమవారం బుద్ధ భవన్ లో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ప్రజావాణి నిర్వహించనున్నారు. ప్రభుత్వ పార్కులు, స్థలాలు, చెరువులకు సంబంధించి ఆక్రమణలపై ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరిస్తారు. ఫిర్యాదుదారులు ఆధారాలతో రావాలని హైడ్రా సూచించింది. ముందుగా వచ్చిన 50 మందికి టోకెన్స్ ఇచ్చి.. దాని ప్రకారం ఫిర్యాదులు స్వీకరిస్తామని కమిషనర్ రంగనాథ్ తెలిపారు

# ఇల్లు లేని నిరుపేదలతో రెండో విడత వ్యక్తిగత అర్జీలు అందజేత కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు



**నంద్యాల ప్రతినిధి. జనవరి 05 పల్లె వెలుగు**):సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సచివాలయాల దగ్గర ఇల్లు లేని నిరుపేదలకు పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మించేందుకు రూ. 5లక్షలు హౌసింగ్ లోన్లు ఇవ్వాలని ఇల్లు లేని వారితో గ్రామ వార్డు సచివాలయంలో వ్యక్తిగత అర్జీలు ఇప్పించడం జరిగింది.రెండో విడత వ్యక్తిగత అర్జీలు ఈనెల 10వ తారీఖు ఎమ్మార్వో కార్యాలయంలో ఇచ్చే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సీపీఐ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఆదివారం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సీపీఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ పాల్గొనడం జరిగింది.ఈ సందరరేగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ 2024 వ సంవత్సరం నవంబర్ నెల 18వ తేదీన సీపీఐ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలో 5000 వేల వ్యక్తిగత అర్జీలను గ్రామ, వార్డు సచివాలయలలో అందజేశామన్నారు. ఈనెల 10 వ తేదీన రెండవ విడత వ్యక్తిగత అర్జీలను ఎమ్మార్వో కార్యాలయంలో అందజేసే కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలని అయన కోరారు.వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 32 లక్షల మందికి ఇంటి స్థలాలు ఇచ్చి, పక్కా ఇల్లు నిర్మించేందుకు 1,80,000/ ఇస్తానని చెప్పి నివాసాలకు అనుగుణంగా లేని ప్రాంతాలలో స్థలాలు కేటాయించడం వల్ల ఇప్పటికి ఆ ప్రాంతలలో నివాస స్థలాలు ఏర్పాటు చేసుకోలేదన్నారు. ఇప్పుడు వచ్చిన రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు నివాసయోగ్యంగా ఉండే స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు హౌసింగ్ లోన్లుఇచ్చే విధంగా క ృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక ృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ డాక్టరేట్ పొందిన నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్





**నంద్యాల ప్రతినిధి. జనవరి 05 . పల్లె వెలుగు** :వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ కి ది అమెరికా యూనివర్సిటీ గ్లోబల్ పీస్ సంస్థ వారిచే సోషల్ సర్వీస్ విభాగంలో గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది.డాక్టర్ అమీర్ బాష అనేక సంవత్సరాల నుండి సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ తనదైన గుర్తింపును పొందడం జరిగింది. ఇందులో భాగంగా మెడికల్ క్యాంపులు, స్వఛరేద సంస్థల లో ఉన్న చిన్నారులకు, అనాధలకు, వ ృద్ధులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ, అదేవిధంగా సమాజంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను, మహిళలను ఆర్థికంగా సామాజికంగా చేయూతనందిస్తూ సేవా కార్యక్రమాలలో ముందుండేవారు. వీరి విశిష్ట సేవలను గుర్తించిన ది అమెరికన్ యూనివర్సిటీ గ్లోబల్ పీస్ సంస్థ దాల్మిల్ అమీర్ ని గౌరవిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి సోషల్ సర్వీస్ గౌరవ డాక్టరేట్ అందించడం జరిగింది.

## జాతీయ పక్షుల దినోత్సవ సందర్భంగా.

### ప్రకృతి సౌందర్యం పక్షులే..!!

చిరు రూపంలో పక్షులు
చిత్రమైన రెక్కలు
కిలకిలరావాల శబ్దాలు
సప్త వరా?ల సన్మోహనం ..!!

ప్రక ృతికి వరంలా
వనానికి సుందరంగా
స ృష్టికి అపురూపంగా
నింగి నేలకు కానుకలు..!!

చెట్టు తల్లి బిడ్డలు
గూడు కట్టే గువ్వలు
విజ్ఞానపు నిర్మాతలు
సాంకేతిక జ్ఞానులు..!!

అందమైన ముఖాలు
అపురూపమైన కంఠం
సంగీతపు స్వరాలు
అంబరంలో సంబరాలు..!!

చిలక పలుకుల మాధుర్యం
కోయిల రాగాల సంగీతం
నెమలి నాట్యాల విన్యాసం
ప్రక ృతి లోని సౌందర్యం..!!

స్వచ్ఛమైన నింగిలో
విహంగ విన్యాసాలు
ఐకమత్యం చాటుతూ
యాత్ర లోకపు ప్రయాణాలు..!!

కాకుల గోలల ద ృశ్యాలు
గ్రద్దల శబ్దపు లావణ్యం
పిట్టల అరుపుల అనందం
కిల కిల పక్షుల రమణీయం..!!

ప్రక ృతికి పక్షులే నేస్తాలు
చెట్టుకు అలంకారాల సొగసులు
కొమ్మకు పూసిన పువ్వుల రెక్కలు
చెట్టుకు కాసే వసంతాల వేడుకలు..!!

కంటి నిండా ఆనందం
ఈకల రంగుల సౌందర్యం
నింగిలో సప్తవరా?ల కదలికలు
నేలపై ఇంద్రధనుస్సు అల్లికలు..!!

పక్షులే స ృష్టిలో అపురూపం
అలరించే సొగసులే పర్వం
కాపాడుకుంటే సమతుల్యం
ప్రక ృతిలో అదే సమానత్వం..!!

కొప్పుల ప్రసాద్
నంద్యాల
9885066235




# శ్రీశైలం మల్లన్న ఆలయానికి భక్తుల రద్దీ





**శ్రీశైలం. జనవరి 05 . పల్లె వెలుగు** :శ్రీశైలం మల్లన్న ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది.వరుసగా క్షేత్రంలో భక్తులు రద్దీ అనూహ్యంగా పెరిగింది. క్షేత్రమంత భక్తజనంతో సందడి వాతావరణం నెలకొంది భక్తులు వేకువజామున నుండే పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్ల దర్శనార్థమై క్యూలైన్స్ లో దర్శన కంపార్టుమెంట్లలో బారులు తీరారు. శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానికి సుమారు 4 గంటల సమయం పడుతుంది. మరోపక్క భక్తులు రద్దీ ద ృష్ట్యా ప్రతి శని ఆది సోమ మరియు ప్రభుత్వ సెలవు రోజులలో ఆర్జిత అభిషేకాలు, కుంకుమార్చన నిలుపుదల చేశారు, భక్తులు రద్దీగా ఉండడంతో ప్రతి శని ఆది సోమ ప్రభుత్వ సెలవు రోజులలో రెండు విడతలుగా స్పర్శ దర్శనానికి అధికారుల అనుమతిస్తున్నారు. అయితే భక్తుల రద్దీ ద ృష్ట్యా శని,ఆది,సోమవారల్లో మధ్యాహ్నం బ్రేక్ దర్శనాన్ని కూడా రద్దు చేశారు. ఆలయ క్యూలైన్లలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకునేలా ఆలయ ఈవో శ్రీనివాసరావు,అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు దర్శనార్థమై క్యూలైన్లు,కంపార్ట్మెంట్లలో ఉన్న భక్తులకు ఎప్పటికప్పుడు అల్పాహారం,పాలు,బిస్కెట్స్ మంచినీరు అందిస్తున్నామని దేవస్థానం ఈవో శ్రీనివాస రావు తెలిపారు.





# వందమంది ఆటో కార్మికులు ఏఐటీయూసీ లో చేరిక



**కర్నూలు పల్లె వెలుగు** ...కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ముందు ఆటోలు నడుపుకుంటే జీవిస్తున్నటువంటి వందమంది ఆటో కార్మికులు ఐ ఎన్ టి యు సి నుండి ఏఐటీయూసీలో నేడు జిల్లా కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునెప్ప ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్ ఏఐటీయూసీ నగర అధ్యక్ష,కార్యదర్శులు బి వెంకటేష్ జి. చంద్రశేఖర్ ,ఉప ప్రధాన కార్యదర్శి టి రామాంజనేయులు ఆటో యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు బి రాము ఆర్ క ృషా?రెడ్డి ఆధ్వర్యంలో సి.కొండల్ సి,నాగరాజు తో పాటు 100 మంది ఆటో కార్మికులు ఏఐటీయూసీ లో చేరడం జరిగింది. ఈ సందరరేగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. ము నేప్ప మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలం చెందాయని వారు విమర్శించారు. రవాణా రంగంలోలక్షల సంఖ్యలో కార్మికులు ఉన్నప్పటికీ ఈ రంగంలో ఉన్నటువంటి కార్మికుల కు ఎలాంటి భద్రత లేదు. అనేకమంది ఆటో కార్మికులు ప్రమాదాల బారినపడి కాళ్లు, చేతులు విడగొట్టుకుంటున్నారు,చివరికి ప్రాణాలు కూడా వదులుతున్నారు. దాంతో ఆటో కార్మిక కుటుంబాలు వీధిన పడుతున్నాయి. అందుకే ఏఐటీయూసీగా ఆటో రంగాన్ని పరిశ్రమగా గుర్తించాలని,ఆటో కార్మికుల భద్రత కోసం ప్రమాద బీమా పెన్షన్ పథకాలన్నీ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అధికారంలోకి రాకముందు చంద్రబాబు నాయుడు గారు, నారా లోకేష్ గారు ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, వాహన మిత్ర కింద పదివేల నుంచి 15000 పెంచుతామని వాగ్దానం చేసి ఏమి పట్టించుకోవడంలేదని పైగా స్థానిక రోడ్లలో కూడా టోల్గేట్ చార్జీలు వసూలు చేస్తు కార్మికులపై మరింత ఆర్థిక భారాన్ని మోపుతున్నారని గుంతలు పడిన రోడ్లను వేయాలని పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లాఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ. ఈశ్వర్ మాట్లాడుతూ ఓవర్ లోడ్ కు, లైసెన్సు లేకపోయినా, యూనిఫాం లేకపోయినా, ఇన్సూరెన్స్ లేకపోయినా కట్టాల్సిన జరిమానాలను వందకు వంద శాతం శాతం పెంచి ఆటో కార్మికుల కడుపు కొడుతున్నారని, తక్షణమే పెంచినటువంటి అన్ని రకాల ఫైన్ రేట్లు తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు అయ్యా స్వామి, పి కుమారి,శీను, దేవుడు వెంకటస్వామి, భాష తదితరులు పాల్గొన్నారు.



## ఆళ్లగడ్డ రోటరీసభ్యులు ఆధ్వర్యంలో ఏపి జర్నలిస్టు స్పోర్ట్స్ అధ్యక్షులు ఓబులం ప్రసాద్ కు ఘన సన్మానం



**నంద్యాల బ్యూహోజూులురి 05 . పల్లె వెలుగు** ఆళ్లగడ్డ రోటరీసభ్యులు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన సందరరేగా సీనియర్ పాత్రికేయులు ఓబులం ప్రసాద్ ని (మా టీవీ) ఆదివారం నాడు ఆళ్లగడ్డ పట్టణంలోని రోటరీ క్లబ్ భవనం నందు రోటరీ క్లబ్ అధ్యక్షుడు రామక ృషా?రెడ్డి ప్రధాన కార్యదర్శి రత్నరాజు ప్రముఖ పారిశ్రామికవేత్త రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు టీఎంసీ వేణుగోపాల్ రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు శంకర్ రెడ్డి రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేవిశెట్టి హరిబాబు శబరి సత్యం న్యాయవాది సుబ్బారెడ్డి ప్రముఖ డాక్టర్ సుబ్రహ్మణ్యం వ్యాపారవేత్త రోటిట్లకు సభ్యులు బైసాని రవి ప్రకాష్ ఇతర సభ్యులు ప్రముఖులు పాల్గొన్నారు తనను సన్మానించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు

## పంచలింగాల ను రాష్ట్రంలోనే టాప్ వన్ గ్రామంగా తీర్చిదిద్దుతా..

### ఎం.పి బస్తిపాటి నాగరాజు

**కర్నూలు పల్లె వెలుగు** ..తన సొంత గ్రామం పంచలింగాల ను అన్ని విధాలా అభివ ృద్ధి చేసి రాష్ట్రంలో నే టాప్ వన్ గ్రామంగా తీర్చిదిద్దుతానని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు... కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలోని ఎస్సీ కాలనీలో ప్రభుత్వం రూ.14 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సీ. సీ రోడ్డు కు ఆయన భూమి పూజ చేశారు..ఈ సందరరేగా ఎం.పి మాట్లాడుతూ త్వరలోనే పంచలింగాల రూపు రేఖలు మారబోతున్నాయన్నారు.. ఎవరూ కని విని ఎరుగని రీతిలో గ్రామం అభివ ృద్ధి కాబోతుందన్నారు...ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు...

## నంద్యాల లో పట్టపగలు పెట్రోల్ దొంగల హల్ చల్



**నంద్యాల ప్రతినిధి. జనవరి 05 . పల్లె వెలుగు** : నంద్యాల లో పట్టపగలు పెట్రోల్ దొంగల హల్ చల్ చేశారని జానో జాగో జాతీయ కార్యదర్శి సయ్యద్ మహబూబాషా అన్నారు. ఈ సందరేగా వారు మాట్లాడుతూ పట్టపగలు పెట్రోల్ దొంగలు హల్ చల్ ఆదివారం నంద్యాల అయ్యప్ప స్వామి గుడి పక్కన సందులో మా ఇంటి దగ్గర బైక్ లకు పట్టపగలు పెట్రోల్ తీస్తున్న దొంగలు పెట్రోల్ దొంగలు ఇక రాత్రులు ఏమి రక్షణ కాబట్టి అందరూ అపమత ఉండాలని సయ్యద్ మహబూబాషా అన్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# స్వర్గధామం లో ఆహ్లాదకరమైన మొక్కలతో బృందావనం ఏర్పాటు







**నంద్యాల బ్యూరో. జనవరి 05 .పల్లె వెలుగు** ):నంద్యాల హిందూ స్మశాన వాటిక స్వర్గధామం నందు ఆహ్లాదకరమైన మొక్కలతో బ ృందావనం ఏర్పాటు చేయడమైనది. 20 అడుగుల ఎత్తులో ఉన్న శివుని విగ్రహం చుట్టూ పూల మొక్కల మధ్యలో కూర్చునే దానికి రాతి బెంచీలను ఏర్పాటు చేయడమైనది. దీనికి దాత నెరవాటి సత్యనారాయణ అలాగే అక్కడికి వచ్చిన వారికి తాత్విక, వేదాంత, పౌరాణిక, ప్రవచనాలను నిరంతరం వినిపించే విధంగా ఒక పబ్లిక్ మైక్ సిస్టం మంచికంటి హరిగోపాల్ విరాళంగా ఇచ్చారు. అక్కడికి వచ్చిన వారికి తాగునీటి సౌకర్యం కోసం చల్లటివి వేడినీళ్లు నిరంతరం ఏర్పాటు చేసే విధంగా ఆఫీస్ రూమ్ దగ్గర కూడా చేయబడినది. దీనికి కత్తి శంకర్ దాత. ఈ మూడు కార్యక్రమాలను తోపాటు కొన్ని మొక్కలను కూడా బ ృందావనంలో స్వర్గధామం యొక్క సేవకులు నాటడం జరిగింది. అక్కడ పని చేస్తున్నటువంటి సేవకులకు నూతన వస్త్రాలను లైన్స్ క్లబ్ బాబురావు కొడుకు యొక్క పుట్టినరోజు సందరరేగా కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెరవాటి సత్యనారాయణ ,పాదర్తి శేషుబాబు, కసెట్టి క ృష?మూర్తి, మంచి కంటి హరి గోపాల్, గెలివి రామక ృష?, కసెట్టి క ృష?మూర్తి, సన్నిధి శ్రీనివాసులు,అడ్వకేట్ దుర్గాప్రసాద్, బాబురావు, కొమ్మ హరి, శ్రీనివాస్, నర్సింహ ఇంకా చాలామంది పాల్గొనడం జరిగింది.సదా సేవలో చిత్తులూరు మధుసూదనరావు స్వర్గధామం అధ్యక్షుడు.

# నంద్యాల జిల్లా స్థాయి వ్యాసరచన, వకృత్వం, డ్రాయింగ్ పోటీలు





**నంద్యాల ప్రతినిధి. జనవరి 05 . .పల్లె వెలుగు** ): నంద్యాల లో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని యువజన సర్వీసుల శాఖ - సెట్కూరు ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ నంద్యాల బ్రాంచ్ సహకారంతో స్థానిక రామ క ృష? డిగ్రీ కళాశాల, నంద్యాల లో ఆదివారం 10.00 గం!! నుండి 12.30 గం!! వరకు నంద్యాల జిల్లా స్థాయి వ్యాసరచన, వక ృత్వం, డ్రాయింగ్ మొదలగు పోటీలు 15 నుంచి 29 సంవత్సరాల యువతకు నిర్వహించడమైనది. ఈ సందర్భంగా కళా శాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య , మరియు నంద్యాల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పర్ల దస్తగిరి,కర్నూలు సెట్కూరు ముఖ్య కార్య నిర్వహణాధికారి పి.దీప్తి మొదలగు వారు స్వామి వివేకానంద ప్రపంచ వ్యాప్తంగా తన బోధనల ద్వారా భారత దేశ ఖ్యాతి ని చాటి చెప్పారని, అలాగే తన బోధనల ద్వారా యువతకు మంచి మార్గములో ఏ విధంగా నడవాలో దిశా నిర్దేశం చేసారని ఈ పోటీలలో పాల్గొన్న యువత స్వామి వివేకానంద గురించి తెలుసుకొని సన్మార్గంలో నడచి దేశ బాగ స్వామ్యం అవ్వాలని కోరడమైనది .తదుపరి సెట్కూరు కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీ శ్యాం బాబు గారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వామి వివేకానంద జీవిత సందేశల పై జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుచున్నదని ఈ పోటీలలో మొదటి మూడు స్థానాలలో నిలిచిన విజేతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు తేదీ 07.01.2025 నాడు నిర్వహించు సమావేశంలో బహుకరించబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్ లలితా సరస్వతి మరియు ఇతర అధ్యాపకులు, వివేకానంద సొసైటీ సభ్యులు దమాం శంకర్, నాగేంద్ర మొదలగు వారు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి చిత్రకళ పోటీలో అవార్డ్స్ సాధించిన చిన్నారులు



**నంద్యాల ప్రతినిధి. జనవరి 05 . పల్లె వెలుగు** :నెల్లూరు లోని అమీర్ ఆర్ట్ అకాడమీ వారు డిసెంబర్ 29 -12-24న బాలల జాతీయ స్థాయి చిత్ర కళా పోటీలు నెల్లూరు లోని టౌన్ హాల్ ఘనంగా జరిగాయి. ఈ పోటీలకు కోటేష్ ఆర్ట్ అకాడమీ చెందిన విద్యార్థులు వేసిన చిత్రాలు పంపడం జరిగింది. ఈ పోటీలో 8 మంది చిన్నారులకు అవార్డ్స్ సాధించారు. కొరియర్ ద్వారా అవార్డ్స్, పతకాలు, సర్టిఫికెట్స్ పంపించారు. చిన్నారులకు ఆదివారం అభినందన సభ ఏర్పాటు చేసి చిన్నారులకు బహుమతులు అకాడమీ నిర్వహకులు కోటేష్ చేతుల మీదులుగా ఆదివారం తీసుకున్నారు. అవార్డ్స్ పొందిన వారిలో "బాల చిత్ర కళా రత్న "సాధించిన సాయి హవీష్ ను సన్మానం చేశారు. బంగారు పతకాలు పొందిన వారిలో సమిత, శ్రేష్ట, ఫర్వాన, నీతుక ృష? ,వేదగ్న, మేఘన, భానుతేజ లు వున్నారు. మిగత చిన్నారులకు మెరిట్ అవార్డ్స్ సాధించారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ మా స్టూడెంట్స్ చిత్రకళ లో బాగా రానిస్తూ మంచి అవార్డ్స్ సాధించారని మాకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. భవిష్యత్తు లో మరిన్ని అవార్డ్స్, రికార్డ్స్ సాధించాలని ఆశీస్సులు అందజేసారు.

## శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**నంద్యాల ప్రతినిధి. జనవరి 05 . పల్లె వెలుగు** నంద్యాల శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజ్ నుంచి పోకూరి స్వాతి మూడవ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ నుంచి స్వాతి ఒకటి వెళ్ళింది. నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్ నెల్లూరు. గూగుల్ డెవలపర్ గ్రూప్స్ ఆన్ క్యాంపస్ ఆర్గనైజర్ ఆఫ్ నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్ వాళ్లు దేవెప్లోరే 2 కే 25 అనే ఈవెంట్ కండక్ట్ చేశారు .ఇది రెండు రోజులు పాటు జరిగింది.మొదటి రోజు గూగుల్ డెవలపర్ ఎక్స్పర్ట్ మాట్లాడారు అండ్ కొన్ని క్విజెస్ పెట్టారు.ఫస్ట్ డే నైట్ 6 నుంచి 20 అవర్స్ హకతాన్ స్టార్ట్ అయింది. ఈవెంట్ కి 500 మెంబర్స్ పాల్గొన్నారు. వేరే స్టేట్స్ నుంచి కూడా వచ్చారు. తమిళనాడు కేరళ తెలంగాణ వాళ్ల పాల్గొన్నారు. నంద్యాల శాంతిరాం కాలేజ్ నుంచి స్వాతి అని అమ్మాయి ఫస్ట్ విన్ అయింది.నారాయణ కాలేజ్ వాళ్ళు విన్నర్ కు 20000 డబ్బులు ఇవ్వడం జరిగింది. స్వాతి స్టూడెంట్ సర్వీస్ కమిటీ కి ఆ 20,000 ఇస్తున్నట్టు స్వాతి తెలిపింది.



## ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

### దుంగలు చెక్కుతుండగా పట్టుకున్న టాస్క్ ఫోర్సు పోలీసులు

### 3ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### పారిపోయిన వారి కోసం గాలింపు

**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 5 .పల్లె వెలుగు**

తిరుపతి జిల్లా రేణిగుంట మండలం మామండూరు అటవీ ప్రాంతంలో ఎర్రచందనం చెట్లను నరికి, వాటిని దుంగలుగా మారుస్తున్న ఇద్దరు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి మూడు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు గారి ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ గారి అధ్వర్యంలో డీఎస్పీలు జీ బాలిరెడ్డి, వి. శ్రీనివాసరెడ్డి, ఎండీ ఫరూఖ్ ల మార్గనిర్దేశంలో ఆర్ఎస్ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ వై. విశ్వనాథ్ టీమ్ శనివారం సాయంత్రం నుంచి రేణిగుంట సమీపంలోని మామండూరు అటవీ ప్రాంతంలో స్థానిక అటవీ సిబ్బందితో కలసి కూంబింగ్ చేపట్టారు. వీరు తిరుపతి ఫారెస్టు డివిజన్ లోని మామండూరు నార్త్ ఫారెస్టు బీటులోని గోకుడు బండలు సమీపంలో వెళుతుండగా, వీరికి చెట్లను నరుకుతున్న శబ్దాలు వినిపించాయి. దీంతో అటువైపు వెళ్లగా కొందరు వ్యక్తులు ఎర్రచందనం చెట్లను నరికి వాటిని దుంగలుగా మలుస్తున్నారు. పోలీసులు వారిని హెచ్చరించి చుట్టుముట్టేందుకు ప్రయత్నించగా, వారు అక్కడ నుంచి పారిపోసాగారు. అయితే టాస్క్ ఫోర్సు సిబ్బంది వారిని వెంబండించి ఇద్దరిని పట్టుకోగలిగారు. వారిని తమిళనాడు వాసులుగా గుర్తించారు. వారితో పటు అక్కడ లభించిన మూడు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. టాస్క్ ఫోర్సు ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పారిపోయిన వారి కోసం గాలింపులు కొనసాగుతున్నాయి.



## తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు

### నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు



**కర్నూలు .పల్లె వెలుగు** ...... వేసవికాలం సమీపిస్తున్న ద ృష్ట్యా నగరంలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు వెల్లడించారు. ఆదివారం ఆయన అశోక్ నగర్‌లోని నీటి శుద్ధి కేంద్రాన్ని కమిషనర్ పరిశీలించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా అవసరమైన చర్యలను ముమ్మరం చేయాలని, ఒకవేళ ఏర్పడినా తక్షణ నివారణకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని కమిషనర్ అధికారులకు సూచించారు. పైప్‌లైన్ లీకేజీలకు ఆస్కారం లేకుండా, సిబ్బందితో ముందుగానే గుర్తించి తగిన మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం శుద్ధి కేంద్రంలోని మొక్కల నర్సరీని కమిషనర్ పరిశీలించారు. కార్యక్రమంలో డిఈఈలు శ్రీనివాస రెడ్డి, నరేష్, ఏఈలు ఇ.ప్రవీణ్ కుమార్ రెడ్డి, నాగజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## సాహస కృత్యాలకు వయస్సుతో సంబంధం లేదు: గోలి శ్యామల





**విజయవాడ చీఫ్ బ్యూరో జనవరి 5 పల్లె వెలుగు** వారం రోజులపాటు దాదాపు 150 కిలో మీటర్లు విశాఖపట్నం నుంచి కాకినాడ వరకు బంగాళాఖాతంలో ఈది ఘనతను సాధించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కాకినాడ జిల్లా సామర్లకోటకు చెంది ప్రస్తుతం హైదరాబాద్‌లో నివసిస్తున్న గోలి శ్యామల" గారిని హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ గారు టెలిఫోన్ ద్వారా మాట్లాడి అభినందనలు తెలియజేసారు.

విశాఖలో మొదలై కాకినాడ వరకు వారం పాటు ఈదిన సాహస క ృత్యాన్ని దత్తాత్రేయ గారు ప్రత్యేకంగా కొనియాడారు. ఈ సందరరేగా "గోలి శ్యామల" గారు అన్ని వయసుల వారికి ఆదర్శప్రాయంగా నిలిచారని శ దత్తాత్రేయ గారు కొనియాడారు.

సముద్రాలను ఈదడం హాబీ గా ప్రారంభమై . గతంలో రామసేతు సమీపంలో అలవోకగా ఈ సాహసాన్ని విజయవంతంగా పూర్తి చేసి, ఆ తరువాత శ్రీలంక, లక్షద్వీప్‌ల వద్దా తన ప్రతిభను ప్రదర్శించారని, సాహస క ృత్యాలకి వయసుతో సంబంధం లేదని గోలి శ్యామల గారు నిరూపించారని భవిష్యత్ లో వారు మరిన్ని సాహస యాత్రలు కొనసాగించాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు ఈ సందరరేగా దత్తాత్రేయ వారికి తెలిపారు

## జనవరి 6 నుండి ఈనెల 31 వరకు పెన్షన్ దారుల తనిఖీలు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం: చీఫ్ బ్యూరో జనవరి 5 పల్లె వెలుగు** జిల్లాలో జనవరి 6 నుండి మంచానికి, వీల్ చైర్ కి పరిమితమైన పింఛనుదారుల తనిఖీలను చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జిల్లాలో 1,510 మంది పెన్షనర్లు రూ.15,000/- లు చొప్పున పింఛన్ ను అందుకుంటున్నారని, వీరందరూ మంచానికే పరిమితమై లేదా విల్ చైర్ క్యాటగిరిలో పింఛన్లు పొందడం జరుగుతుందని, ఇటువంటి వారిని వారి ఇంటి వద్దనే షెడ్యూల్ ప్రకారం జనవరి 6 నుండి జనవరి 31 వరకు వెరిఫికేషన్ చెయ్యండి జరుగుతుందని తెలిపారు. వీరికి ఎంపీడీఓలు, మునిసిపల్ కమీషనర్ ల కార్యాలయాల నుండి ముందుగా ఇంటిమేషన్ లెటర్స ను అందజేయడం జరుగుతుందన్నారు. పింఛన్ల తనిఖీ నిమిత్తం జిల్లాలో డివిజన్ ఒక్కొక్క టీం చొప్పున 3 టీమ్స్ లను రాష్ట్ర స్థాయి నుండి కేటాయించడం జరిగిందన్నారు. ఈ టీమ్స్ మండల రూట్ మ్యాప్ ప్రకారం వెరిఫికేషన్ చేసి డేటా యాప్ నందు టీమ్ ల వారిగా డేటాను నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి టీమ్ లో ఒక జనరల్ డాక్టర్, ఒక ఆర్థోపెడిషన్, డిఎ ఉంటారని తెలిపారు. వారితో పాటు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి అనుసరిస్తారని అన్నారు. .

# ఇంటికో పారిశ్రామికవేత్త.. అదే ప్రభుత్వ లక్ష్యం..!





## బ్యాంకు లింకేజీ ఎళిళీణాలతో జిల్లా పొదుపు సంఘాలకు ఆర్థిక చేయూత వైఎస్ఆర్ జిల్లాలో వెల్లివిరుస్తున్న మహిళా సంక్షేమం

### ప్రతి గ్రామీణ మహిళా.. గ్లోబల్ బిజినెస్ ఉమెన్ గా ఎదగాలి : జిల్లా కలెక్టర్

వైయస్సార్ జిల్లా చీఫ్ బ్యూరో జనవరి 5 పల్లె వెలుగు స్వయం సహాయక సంఘ మహిళల్లో ఆత్మ స్థైర్యాన్ని, ఆర్థిక భరోసాను నింపి.. ఆర్థిక పరిపుష్టిని సాధించడానికి ఎలాంటి పూచీకత్తు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం "బ్యాంకు లింకేజీ" రుణాలను అందిస్తోంది. ప్రతి కుటుంబం నుండి ఒక్కరైనా పారిశ్రామికవేత్తగా ఎదగాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షలకు అనుగుణంగా.. దిగువ, మధ్య తరగతి కుటుంబాల మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు బ్యాంకులతో పాటు మల్టీనేషనల్ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుని వ్యాపారం, స్వయం ఉపాధి రంగాలలో స్థిరపడేలా.. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి నేత ృత్వంలోని జిల్లా యంత్రాంగం ప్రోత్సాహాన్ని, సహాయ సహకారాలను అందిస్తోంది. అన్ని రంగాల్లో మహిళలు ముందడుగు వేసేలా.. డీఆర్డీఏ, మెప్మా సంస్థల ద్వారా... క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతోంది.

"మహిళా సాధికారతతోనే.. సమాజ అభివ ృద్ధి సాధ్యం అవుతుందని నమ్మిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమం కోసం... అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయి. అన్ని పథకాలకు మహిళలనే ప్రధాన లబ్దిదారుగా ఎంపిక చేసి.. మహిళలను మహిళామణులుగా నిలుపుతున్నాయి. ఇరవై దశాబ్దాల క్రితం.. చిరు దివ్వెగా మహిళల జీవితాల్లోకి వచ్చిన "వెలుగు" పథకం.. మహిళా పొదుపు సంఘాలను బలోపేతం చేస్తూ అంచెలంచెలుగా ఎదిగి గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో తిరుగులేని మహిళా శక్తిగా.. వారి కుటుంబాల్లోనే కాకుండా సమాజానికి కూడా వెలుగును నింపుతోంది.

మహిళల ఆర్థిక అభివ ృద్ధితోనే సమాజ అభివ ృద్ధి సాధ్యం అవుతుందని నమ్మిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. రాష్ట్రంలో ప్రతి కుటుంబం నుండి ఒక పారిశ్రామికవేత్త తయారవ్వాలన్న ఆకాంక్షను.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆశయ సాధన దిశగా ఆచరణలోకి అడుగులేస్తున్నారు. అందుకు అనుగుణంగా.. మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు బ్యాంకు లింకేజీ కార్యక్రమం ద్వారా అపారమైన ఆర్థిక చేయూతను అందించేందుకు జిల్లా కలెక్టర్ చేపడుతున్న చర్యలపై జిల్లాలోని స్వయం సహాయక సంఘాల అక్కచెల్లెమ్మలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

**బ్యాంకు లింకేజీ ద్వారా సాయం..**

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే.. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో బ్యాంకింగ్ రంగం కూడా.. మహిళా సంఘాల ఆర్థిక ప్రగతికి తమవంతు తోడ్పాటునిస్తోంది. జిల్లాలో గ్రామీణ, పట్టణ పేదరిక నిర్మూలన అభివ ృద్ధిలో భాగంగా.. గ్రామీణ ప్రాంతంలో 2,79,477 మంది మహిళలు కలిసి.. 27,574 స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి గ్రామీణ అభివ ృద్ధిలో భాగస్వామ్యం అవుతూ.. మహిళా సాధికారతను కూడా సాధిస్తున్నారు. కాగా... బ్యాంకు లింకేజీ రుణాల మంజూరుపై 14-11-2024న డిఆర్డీఏ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్.. జిల్లాకు లక్ష్యాన్ని నిర్దేశించింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు.. జిల్లాలో 18,335 పొదుపు సంఘాలకు రూ.858.22 కోట్ల మేరా రుణాలను అందజేయాల్సి ఉండగా.. సెప్టెంబర్ 2024 మాసాంతానికి 6,447 సంఘాలకు గాను రూ.546.46 కోట్లను పంపిణీ చేసి 63.67% లక్ష్యాన్ని సాధించడం జరిగింది.

మిగిలిన 11,908 స్వయం సహాయక సంఘాలలో ప్రతి సంఘానికి సీనియారిటీ, అర్హత ఆధారంగా... జిల్లా కలెక్టర్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఒక్కో సంఘానికి రూ.20 లక్షలు, రూ.15 లక్షలు, రూ. 10 లక్షలు చొప్పున మూడు రకాల ఫ్లాగ్ షిప్ కార్యక్రమ లక్ష్యాలను నిర్దేశించింది. బ్యాంకు లింకేజీ కార్యక్రమం ద్వారా.. ఆర్థిక అర్హతలను బట్టీ మండలానికి 58 ఎస్ హెచ్ జీల చొప్పున జిల్లా వ్యాప్తంగా 2000 పొదుపు సంఘాలకు ఒక్కొక్క సంఘానికి రూ.20 లక్షలు, పైగా రుణం అందించాలని లక్ష్యంగా నిర్దేశించడం జరిగింది.ఙ

అలాగే.. మండలానికి 86 ఎస్ హెచ్ జీల చొప్పున జిల్లా వ్యాప్తంగా 3000 సంఘాలకు ఒక్కొక్క సంఘానికి రూ.15 లక్షల నుండి 20 లక్షల మేరా రుణాలు అందించాలని నిర?యించింది.అంతేకాకుండా ఒక్కో సంఘానికి రూ.10 లక్షల నుండి రూ.15 లక్షల చొప్పున మండలానికి 142 సంఘాల చొప్పున జిల్లా వ్యాప్తంగా 5000 సంఘాలకు రుణాల మంజూరు లక్ష్యంగా నిర?యించడమైనది.ఙ

**ఉమెన్ లెడ్..**

ఎంఎస్ఎంఈ క్రింద "ఉమెన్ లెడ్ ఎంటర్ప్రైస్" రుణాలను స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు జిల్లాలో 100% మంజూరు చేయడం జరిగింది. మొత్తం 10 వేల మంది సంఘాల సభ్యులకు లక్ష రూపాయల నుండి 20 లక్షల వరకు వివిధ స్థాయిల్లో రుణాలను అందివ్వడం జరిగింది. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా.. అడుగులేస్తున్న మహిళలు.. పలు ప్రభుత్వ పథకాల ద్వారా బ్యాంకుల నుండి ఆర్థిక సాయం అందుకుని.. తమ జీవితాల్లో వెలుగులను నింపుకుంటున్నారు. ప్రభుత్వ ఆర్థిక సాయాన్ని తమ స్వయం ఉపాధి యూనిట్లు, వ్యాపార నిర్వహణలో పెట్టుబడిగా పెట్టి సత్ఫాలితాలను సాధిస్తున్నారు. బ్యాంకు లింకేజీ, ఎమ్ఎస్ఎమ్ఈ ఫైనాన్సింగ్ సిస్టమ్ ద్వారా అందిన ఆర్థిక సాయాన్ని నిరుపయోగం కాకుండా.. సద్వినియోగం చేసుకుంటూ పొదుపు సంఘాల మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులేస్తున్నారు. అంతేకాకుండా.. తమపై అపారమైన నమ్మకంతో బ్యాంకు లింకేజీ రుణాలను అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్న జిల్లా కలెక్టర్ కు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలుపుకుంటున్నారు.

"ప్రజాస్వామ్య పాలనలో.. ప్రజల సంక్షేమ బాధ్యత ప్రభుత్వాలదే.. అని నమ్మిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ప్రేమానురాగాలను సొంతం చేసుకుంటున్నారు. అక్కచెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పూచీకత్తు లేని "బ్యాంకు లింకేజీ" రుణాలను జిల్లాలో విరివిగా అందిస్తున్న జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జిల్లాలోని పొదుపు సంఘాల మహిళల ఆదరాభిమానాలను చూరగొంటున్నారు.



ఆయన ప్రోత్సాహం జిల్లా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు.. వారిలో స్వాభిమానాన్ని కూడా పెంచుతున్నారు.

**గ్రామీణ మహిళలు గ్లోబల్ బిజినెస్ ఉమెన్ గా ఎదగాలి...**

పలు సంక్షేమ పథకాల ద్వారా పొదుపు సంఘాల మహిళల్లో ఆత్మ స్థైర్యాన్ని పెంచి.. వారి కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలనేదే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ఉద్దేశ్యం. ప్రతి మండలం నుండి చురుకుగా ఉన్న స్వయం సహాయక గ్రూపులను గుర్తించి.. వారిని ఈ కామర్స్ బిజినెస్ లోకి అడుగులు వేసేందుకు ప్రోత్సహిస్తున్నాం. అంతేకాకుండా వారికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు సరైన శిక్షణను ఇస్తున్నాం. జిల్లా నుండి అత్యంత నాణ్యత ప్రమాణాలను.. కలిగిన వందలాది రకాల ఉత్పత్తులను రూపొందించేలా.. మహిళల్లో నైపుణ్యాన్ని పెంపొందిస్తున్నాం. బ్యాంకు లింకేజీ రుణాల ద్వారా ఎలాంటి పూచీకత్తు లేకుండా రుణాలను అందిస్తున్నాం. స్వయం సహాయక సంఘాల మహిళలను కూడా ఈ కామర్స్ బిజినెస్ భాగస్వాములుగా అభివ ృద్ధి చేసి.. గ్రామీణ మహిళను గ్లోబల్ బిజినెస్ ఉమెన్ గా ప్రోత్సాహం కల్పిస్తున్నాం. అందుకోసం డీఆర్డీఏ, మెప్మా శాఖల ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది. ప్రభుత్వం, బ్యాంకర్లు అందిస్తున్న ఆర్థిక సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకుని మహిళలు సాధికారత దిశగా అడుగులేయాలి.

**- డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా కలెక్టర్, వైఎస్ఆర్ జిల్లా.**

**1. సీఎం సేవలు వెలకట్టలేనివి...**

పేద మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బ్యాంకు లింకేజీ రుణాలు.. ఎంతో ఉపయోగపడుతున్నాయి. ఇదివరకే.. మా ఇంటి వద్ద కిరాణా కొట్టును నిర్వహిస్తున్న నాకు.. బ్యాంకు లింకేజీ ఎళీళీణం ఎంతో సాయ పడింది. మా సంఘానికి బ్యాంకు ద్వారా రూ.8,00,000 రుణం అందగా నా వంతు వాటాగా రూ.80,000 పొందాను. ఆ మొత్తాన్ని వ్యాపార విస్తరణకు పెట్టుబడిగా పెట్టాను. వ్యాపారం ఆశాజనకంగానే నడుస్తోంది. మా మహిళా గ్రూపులకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేవు. సకాలంలో తిరిగి రుణ చెల్లింపులు కూడా చేస్తున్నాను.

**- పి.మాధవి, మైథిలీ ఎస్.హెచ్.జి., నెమళ్ల దిన్నె, పెద్దముడియం మండలం.**

2. బిజినెస్ ఉమెన్.. అని గర్వంగా చెప్పుకుంటున్నా....

ఒక బిజినెస్ ఉమెన్ గా చాలా గర్వపడుతున్నాను. బ్యాంకు లింకేజీ ఎళీళీణాలు పొందేందుకు మా గ్రూపుకు అన్ని విధాలా అర్హతలు ఉండడంతో.. మెప్మా సంస్థ వారి ప్రోత్సాహంతో.. ఎప్పటినుండో బిజినెస్ చేయాలనే అభిలాష నెరవేరింది. రూ. 2,00,000 ల ఎళీళీణం మంజూరవడంతో.. 6 నెలల క్రితం మిల్లెట్ ఫుడ్స్ వ్యాపారాన్ని ప్రారంభించాను. వ్యాపారం బాగా జరుగుతోంది. బిజినెస్ లో బాగా అనుభవం వచ్చింది. జిల్లా యంత్రాంగం అందించిన ప్రోత్సాహంతోనే బిజినెస్ ఉమెన్ గా గుర్తింపు పొందాను. భవిష్యత్తులో నా వ్యాపారాన్ని మరింత విస్త ృతం చేయాలనుకుంటున్నా. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ వారు కూడా మహిళల ఆర్థిక స్వావలంభనకు ప్రోత్సహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా.

**సి. భావన, వెంకటేశ్వర ఎస్.హెచ్.జి., రాజీవ్ మార్గ్, కడప సిటీ.**

## అన్నదాత సుఖీభవ నిధులను వెంటనే విడుదల చేయాలి

నందికొట్కూరు జనవరి 5పల్లె వెలుగు అన్నదాత సుఖీభవ నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తో సంబంధం లేకుండా తక్షణమే 20 వేల రూపాయలను విడుదల చేసి రైతులను ఆదుకోవాలనిసిపిఐ ఎం ఎల్ లిబ్రేషన్ పార్టీ నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోనే స్థానిక సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ కార్యాలయంలో కాటే పోగు సోమన్న అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఉమ్మడి కర్నూలు జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు అనుగుణంగా అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా రైతుల ఖాతాలలో 20వేల చొప్పున జమ చేస్తానన్న హామీలు నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం గెలిచి అధికారంలోకి వచ్చి ఆరు మాసాలైనా ఖరీఫ్ సీజన్ మరియు రబీ సీజన్ అయిపోతున్న నేటికి రైతులను ప్రభుత్వం ఆదుకోవడం లేదంటూ రైతుల పట్ల నిర్లక్ష్యం తగదని విమర్శించారు. ఇస్తానన్న హామీ నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో ముడిపెట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రైతుల ఖాతాల్లో 30 వేల రూపాయలను మూడు విడతలుగా విడుదల చేయాలని వారు డిమాండ్




చేశారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఎస్ బి బి. లక్ష్మీదేవి, కార్మిక సంఘం నాయకులు మస్తాన్ వలి, ఆనంద్ కుమార్, వెంకటస్వామి, దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల ప్రతినిధి. జనవరి 05 . పల్లె వెలుగు ఈ నెల 06వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పిజిఆర్ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి ఈ నెల 06వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

### సోమవారం 12 గ్రామాలలో జరుగనున్న రెవెన్యూ సదస్సులు

### డిఆర్వో విశ్వేశ్వర నాయుడు

కడప, చీఫ్ బ్యూరో జనవరి 5 పల్లె వెలుగు భూ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం జిల్లాలో 12 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బద్వేల్ రెవెన్యూ డివిజన్ లోని అట్లూరు మండలం ఎర్రబల్లి, బి. మఠం మండలం పలుగురాళ్ల పల్లె పార్ట్-4, కలసపాడు మండలం పాతరామాపురం, పోరుమామిల్ల మండలం టి. శేషంపల్లి, పులివెందుల రెవిన్యూ డివిజన్ లోని చక్రాయపేట మండలం మారెళ్ళమడక, పులివెందుల మండలం కణంపల్లి (1120020), జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ లోని రాజుపాలెం మండలం కొర్రపాడు, మైలవరం మండలం దొమ్మరనంద్యాల %--% 1102022, కొండాపురం మండలం ఎస్.తిమ్మాపురం, జమ్మలమడుగు మండలం సంజీవపల్లి, (1116009), కడప రెవెన్యూ డివిజన్ లోని పెండ్లి మర్రి మండలం చెన్నమరాజుపల్లె, సి.కె దిన్నె మండలం జమాల్ పల్లె.. వెరసి మొత్తము 12 గ్రామాలలో సోమవారం రెవెన్యూ సదస్సులు జరుగనున్నాయని డిఆర్వో ఆ ప్రకటనలో తెలిపారు.

## చలి గుప్పిట్లో తెలుగు రాష్ట్రాలు

తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు చలి గుప్పిట్లోకి చేరుకున్నాయి. వచ్చే 2 రోజుల పాటు పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారులు, గర్భిణీలు, వ ృద్ధులు మంకీ క్యాప్‌లు, జెర్కిన్స్, చలి కోట్లు తప్పనిసరిగా ధరించాలని పేర్కొన్నారు. అవసరమైతే తప్ప ఉదయం బయటికెళ్లొద్దని తెలిపారు.

**మరో ఐదు రోజులపాటు తీవ్రమైన చలి**

ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లాపై చలి పంజా విసురుతోంది. రెండు రోజులుగా కనిష్ఠ స్థాయికి ఉష్?గ్రతలు పడిపోతున్నాయి. ఇవాళ జి.మాడుగులలో 5 డిగ్రీల కనిష్ఠ ఉష్?గ్రత నమోదైంది. చింతపల్లి, దుంబ్రిగూడలో 7, పాడేరులో 9 డిగ్రీల కనిష్ఠ ఉష్?గ్రతలు నమోదయ్యాయి. ఉదయం 10గంటలైనా మంచు కురుస్తూనే ఉంది. దీంతో చలిమంటలతో జనం ఉపశమనం పొందుతున్నారు. మరో 5 రోజుల పాటు తీవ్రమైన చలి ఉంటుందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన కమిషనర్ ఎస్ బేబీ.



నందికొట్కూరు జనవరి 5 పల్లె వెలుగు మున్సిపాలిటీ పరిధిలోని ఆదివారం కూరల మార్కెట్ పగిడాల రోడ్డు, కేజీ రోడ్డు వెంట ఉన్న డ్రైనేజీ కాలువల్లో పారిశుధ్య కార్మికులు మురుగు మరియు చెత్త తొలగింపు పనులను మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పట్టణ పరిశుభ్రత కోసం పారిశుద్ధ్య పనులలో నిర్లక్ష్యం వహించరాదని సచివాల శానిటేషన్ సిబ్బందికి సూచించారు. ఎప్పటికప్పుడు డ్రైనేజీ కలవలో చెత్త చెదారం తొలగింపు కార్యక్రమాలను చేపట్టాలని పట్టణ పరిశుభ్రత కోసం కృషి చేయాలని శానిటేషన్ మేస్త్రీలను ఆమె ఆదేశించారు.

## టిడిపి హయాంలో మహర్దశ నేడు వైయస్ నగర్ మరియు నందమూరి నగర్ రోడ్లు మరియు డ్రైన్స్ కు భూమి పూజ కార్యక్రమం.



నంద్యాల ప్రతినిధి :-డిసెంబర్ 6 పల్లె వెలుగు నంద్యాల జిల్లా స్థానిక నంద్యాల పట్టణంలో నేడు సోమవారము ఉదయం 11గంటలకి 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్%e%a% నందమూరి నగర్ నందు నంద్యాల అభివ ృద్ధిలో భాగంగా రోడ్లు మరియు డ్రైన్స్ కు శంకుస్థాపన (భూమి పూజ)చేయడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు ఎన్ ఎం డి.ఫరూక్ సార్ విచ్చేయుచున్నారు.కావున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,వార్డు ప్రజలు,మీడియా మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా కోరుతున్నాము.38వ వార్డ్ టిడిపి ఇన్చార్జి తాటికొండ బుగ్గరాముడు

# ఆరోగ్య శ్రీ సేవలు ఎక్కడ మొదలయ్యాయే తిరిగి అక్కడకే బీమా కంపెనీలోకి చేరబోతున్నాయి..

**ఉమ్మడి ఏపీలో విఫలమైన ఇన్సూరెన్స్ కంపెనీలను మళ్లీ ఆరోగ్య శ్రీలో తెరపైకి తీసుకురావడంపై అటు ప్రజల్లోనూ..ఇటు పథకంలో పనిచేస్తున్న ఉద్యోగుల్లోనూ విమర్శల వెల్లువ...**

**కర్నూలు పల్లె వెలుగు** ....పేదలకు అత్యాధునిక కార్పోరేట్ వైద్యసేవలను అందించాలన్న లక్ష్యంతో,ధనవంతుల వలే పేదలు కార్పోరేట్ ఆసుపత్రులకు వెళ్లి వైద్యం పొందాలన్న ఆశయంతో 2007 ఏప్రిల్ 1 న ఉమ్మడి ఏపి లోఅప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజీవ్ ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టి పేదలకు అధునాతన కార్పోరేట్ వైద్యాన్ని తీసుకువచ్చారు.ఆ సమయంలో 1038 జబ్బులకు చికిత్సలు/ శస్త్ర చికిత్సలు అందేవి.ఈ పథకం ప్రారంభంలోనే నోడల్ ఏజెన్సీగా స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ బాధ్యతలు నిర్వహించేది.పథక ప్రయోజనాలతో లక్షలాది మంది ప్రజలు ఆరోగ్యవంతులవుతూ , పునర్జన్మ పొందడం, ప్రభుత్వాలకు మంచి పేరు వచ్చాయి. ఆ సమయంలో ఇన్సూరెన్స్ కంపెనీ కనీసం 50శాతం క్లెయిమ్‌లను రిజెక్ట్ చేసేది.గతంలో ఇన్సూరెన్స్ అమోదం లభించకపోతే అప్పుడు సిఎంఆర్ఎఫ్ నుంచి బిల్లుల్ని చెల్లించాల్సి వచ్చేది. ఓ వైపు ఇన్సూరెన్స్ కంపెనీలకు చెల్లింపులు జరుపుతూ మరోవైపు సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం చేయాల్సి రావడంతో చివరకు ప్రభుత్వమే నేరుగా నిధులు చెల్లించేది.ఇన్సూరెన్స్ కంపెనీల నిర్వహణలో సహజంగా ఉండే అవరోధాలు, నిబంధనలు, వ్యాపార ధృక్పథం, లాభాపేక్ష వంటి కారణాలతో ఇన్స్యూరెన్స్ కంపెనీ విఫలం కావడం, ఇన్స్యూరెన్స్ కంపెనీ కి చెల్లించే డబ్బులు ప్రభుత్వానికే మిగులుతాయన్న కారణాలతో ........ తేదీ నుండి ప్రభుత్వం నేరుగా ఆరోగ్య శ్రీ సేవల్ని ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తోంది.

2014 లో టి డి పి అధికారంలోకి రావడంతో ఆరోగ్యశ్రీ పథకాన్ని డా ఎన్ టి ఆర్ వైద్యసేవ గా పేరు మార్చారు.ట్రస్ట్ ద్వారానే పథక నిర్వహణ జరిగేది.2019 లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో డా వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ గా పేరు మార్చారు.1059 జబ్బులకు చికిత్సలు/శస్త్ర చికిత్సలు ఉండగా జగన్ పాలన లో 3257 కు పెంచారు.ఆరోగ్యశ్రీ కార్డు పరిమితి రూ 2 లక్షల నుండి రూ 5 లక్షల వరకు పెంచారు.చికిత్సలు, శస్త్ర చికిత్సలు పొందిన రోగులు విశ్రాంతి తీసుకునే సమయంలో భత్యం క్రింద ఆరోగ్య ఆసరా ద్వారా 1519 రకాల జబ్బులకు రోజుకు రూ 225 చొప్పున అందించారు.జూలై 12,2024 న డా వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ని డా ఎన్ టి ఆర్ వైద్యసేవగా పేరు మార్చి పథకాన్ని కొనసాగిస్తున్నారు. గత ప్రభుత్వంలో ఉన్న జబ్బులన్నింటికీ కూడా ఈ ప్రభుత్వంలో కూడా చికిత్సలు,శస్త్ర చికిత్సలు లభిస్తున్నాయి.అయితే ఆరోగ్య ఆసరా కు ప్రస్తుతం నిధులు మంజూరు కావడం లేదు.

ఇప్పుడు ఇన్సూరెన్స్ కంపెనీల నిర్వహణలో ఎంత మేరకు క్లెయిమ్‌లను సెటిల్ చేస్తారనే సందేహాలు అన్ని వర్గాలలో తలెత్తుతున్నాయి. ఏ ప్రభుత్వంలోనైనా ఆరోగ్యశ్రీ/ వైద్యసేవ పథకం విస్తృతంగా ప్రాచుర్యం పొందుతోంది... పథకమే సర్వస్వమనుకుని పనిచేస్తున్న వైద్య (ఆరోగ్య)మిత్ర ల జీవితాలలో మాత్రం మార్పు రావడం లేదు... బీమాలోకి ఎన్ టి ఆర్ లివైద్యసేవ పథకం లిమారుతుండ దంతోవైద్యమిత్రలు, టీం లీడర్లు ,ఇతర సిబ్బంది ని బీమా కంపెనీ లోకిబదలాయింపులుచేయకుండా ఎన్ టి ఆర్ వైద్యసేవ ట్రస్ట్ పరిధిలోనే కాంట్రాక్టు ఉద్యోగులుగా కొనసాగించాలని వేడుకలు...డా ఎన్ టి ఆర్ వైద్యసేవలో పని చేస్తున్న ఆప్కాస్ ఉద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పదునెనిమిది ఏళ్లుగా పని చేస్తున్న వీరు వేతనాల పెంపుదల లేక, సర్వీస్ క్రమబద్ధీకరణ కాక త్రిశంకు స్వర్గంలోకొట్టుమిట్టాడుతున్నారు. ఏళ్ళ తరబడి చాకిరీ చేస్తున్నా వేతనాల పెరుగుదల లేదు. సర్వీస్ క్రమబద్ధీకరణ లేదు. పదోన్నతులు లేవు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా నియమితులైన వారు అలాగే రిటైర్ అవుతున్నారు.పథకం 2007 లో ప్రారంభమయినప్పుడు నుంచి వైద్యమిత్రలు, టీం లీడర్లు, ఆఫీసు అసోసియేట్లు, జిల్లా మేనేజర్లు తదితర క్షేత్ర సిబ్బంది చిత్తశుద్ధితో, సేవాభావంతో ప్రజలకు తలలో నాలుకవలే పనిచేస్తున్నారు. ఈ పథకాన్ని వారు ఉద్యోగమన్న భావనతో కాకుండా సేవే పరమావధిగా పనిచేస్తూ, మూలస్తంభాలుగా నిలుస్తుండడంతోఈ పథకం దిగ్విజయంగా కొనసాగుతోంది.

పథకం క్రింద రోగి ఆసుపత్రికి వచ్చినప్పుడు నుంచి డిస్చార్జి అయ్యేవరకు వైద్యమిత్ర,ఇతర సిబ్బంది కుటుంభ సభ్యుడి వలే తోడుండి చికిత్స/శస్త్ర చికిత్స అందేలా చేస్తున్నారు. అంతేకాకుండా పథకానికి సంబంధించిన గ్రీవెన్సులు, ఆరోగ్యశ్రీ/వైద్యసేవ/ ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ , ఉచిత వైద్యశిబిరాలు తదితర కార్యక్రమాలకు తమ సొంత ఖర్చులతో వెల్లుచున్నారు. పథకంలోని అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బంది సమిష్టి కృషితోనే పథకం జాతీయ, అంతర్జాతీయ ప్రశంసలు అందుకుంది. పదునె నిమిది ఏళ్ల క్రితం రూ 3500 నెలసరి వేతనంతో మొదలెట్టిన వీళ్ళ ఉద్యోగాలు ఇప్పటికీ చేతికి రూ 13100 అందితే, ఇప్పుడున్న పరిస్థితుల్లో వీరి సంసారాలు ఏవిధంగా నెట్టుకొస్తారో ప్రభుత్వ పెద్దలుఆలోచించాలి.ఇదే సీనియారిటీ ఉన్న ఇతర శాఖలలో పనిచేస్తున్న ఇదే విద్యార్హతతో ఉన్న ఉద్యోగులకు అందుతున్న వేటానాలకు వీరి వేతనాలకు ఎంతో తేడా ఉంటోంది.వైద్యమిత్ర(ఆరోగ్యమిత్ర)లకు ఎప్పుడూ కష్టాలేనా?2016 లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం విద్యార్హతల పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వారందరినీ తొలగించాలని ప్రయత్నం చేస్తే వారు అష్టకష్టాలు పడి గౌరవ ఉమ్మడి ఏపి హైకోర్టు ఉత్తర్వుల ద్వారా కొనసాగిస్తున్నారు.

ఇప్పుడు మళ్లీ వారికి పథక నిర్వహణను బీమాలోకి తీసుకొంటుండడం తో కొత్త కష్టాలు రానున్నాయా అని వారు ఆందోళన వున్నారు. ఈపథకంలో పనిచేస్తున్న వైద్యమిత్రలు,టీం లీడర్లు, ఆఫీసు అసోసియేట్లు, జిల్లా మేనేజర్లు తదితర క్షేత్ర స్థాయి సిబ్బంది ఆప్కాస్ పరిధిలో పనిచేస్తూ వారి ద్వారానే వేతనాలు, పి ఎఫ్,ఈ ఎస్ ఐ తదితర చెల్లింపులు జరుగుచున్నాయి.

2007 లో చేరినప్పుడు నుంచి ఔట్ సోర్సింగ్ ద్వారానే వారి నియామకాలు జరుగుచున్నాయి.ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ మారినప్పుడల్లా వారిలో టెన్షన్ తలెత్తేది. అప్పటి ప్రభుత్వాలు దయతో వారందరినీ యధావిధిగా కొనసాగిస్తూ వస్తున్నారు. జీవితమంతా ఔట్ సోర్సింగ్ లోనే పనిచేస్తుంటే తమ జీవితాలలో ఎదుగూ, బొదుగు ఉండదన్న ఆలోచనలతో తమకూ ఉద్యోగ భద్రత కల్పించాలని , కనీసం కాంటాక్ట్ ఉద్యోగులుగానైనా మార్చాలంటూ

తరచూ ప్రభుత్వ పెద్దలను వీరు ప్రాధేయ పడుతున్నారు. ఈ తరుణంలోనే ఈ పథక నిర్వహణ బీమా కంపెనీలోకి వెళ్లేందుకు కూటమి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మళ్లీ వీరిలో టెన్షన్ మొదలయింది.దాదాపుగా పదునెనిమిది ఏళ్ళుగా పనిచేస్తుంటే,మళ్లీ ప్రయివేట్ బీమా కంపెనీల పరిధిలోకి పోతే ఇకతమకు ఉద్యోగ భద్రత కల ఏమోనని వారు ఆవేదన,ఆందోళన చెందుతున్నారు.

పథక నిర్వహణ, నెట్ వర్క్ ఆసుపత్రులకు బిల్లుల చెల్లింపులు తదితర అంశాలను బీమా పరిధిలోకి తీసుకుచచ్చినా పర్వాలేదు కానీ, వైద్యమిత్రలు, టీం లీడర్లు, ఆఫీసు అసోసియేట్లు, జిల్లా మేనేజర్ ఇతర క్షేత్ర స్థాయి సిబ్బందిని బీమా పరిధి లోకి వెళ్లనీయకుండా, డా ఎన్ టి ఆర్ వైద్యసేవ ట్రస్ట్ పరిధిలోనే వుంచి కాంట్రాక్టు ఉద్యోగులుగా చేస్తేనే తమ భవిష్యత్ ఉంటుందని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ లకు వారు విన్నవిస్తున్నారు.

**ఆప్కాస్ లోనైనా మేలు జరగలేదు...**

పొరుగు సేవ ఉద్యోగులందరినీ అప్పటి జగన్ ప్రభుత్వం ఆప్కాస్ పరిధిలోకి తీసుకుకచ్చింది.ఇందులో భాగంగా ఆరోగ్యశ్రీ పథకంలో పనిచేస్తున్న వారిని ఆప్కాస్ లోకి చేర్చడంతో అంతో ఇంతో ప్రయోజనం చేకూరుతుందని ఆశించారు.ఇందులో చేర్చడంతో అమ్మఒడి తదితర సంక్షేమప్రభుత్వ పథకాలను ఇందులో పనిచేస్తున్న వారి కుటుంభ సభ్యులకు తొలగించారు. ఆప్కాస్ లో ఎక్కువ మంది ఉద్యోగులును చేర్చడంతో పి ఎఫ్ ,ఈ ఎస్ ఐ తదితర సమస్యల పరిష్కారానికి రాష్ట్ర రాజధానికి వెళ్లి నిరీక్షించి పరిష్కరించుకోవాల్సివచ్చేది.

ఎఫ్ ఆర్ ఎస్ పేరుతో జీతాలు కట్ చేసేవారు. ఇప్పుడు షోకాజు నోటీసులు కూడా ఇస్తున్నారు.

మంత్రి సత్యకుమార్ బీమా గురించి మాట్లాడారే కానీ పథకం లో పనిచేస్తున్న సిబ్బంది గురించి ప్రస్తావన చేయలేదు. దీంతో ఉద్యోగులను తొలగించేందుకు చాప క్రింద నీరులా ప్రయత్నాలు సాగిస్తున్నారేమో నన్న అనుమానాలు లేక పోలేదు.

# అపరాలు చిరుధాన్యాలతో భూసారం పెంపు..

**కృత్రిమ మేధాతో రైతులకు లబ్ధి ఏవో...**



**వెలుగోడు జనవరి 05 పల్లె వెలుగు** వెలుగోడు గ్రామం నందు రబిలో సాగుచేసిన మినుము పంటను ఏవో పవన్ కుమార్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ..కృత్రిమ మేధా ద్వారా ఎన్.పి.ఎస్.ఎస్, పిడిఎస్ఎస్ తదితర యాప్ల ద్వారా రైతులకు క్షేత్రస్థాయిలో మేలైన పంట యాజమాన్య పద్ధతులు మరియు చీడ పీడల నివారణ పై సూచనలు సలహాలు అందుతున్నాయని, సాంకేతిక విప్లవం ద్వారా మరింత నాణ్యమైన దిగుబడిని సాధించవచ్చు అని తెలిపారు. రసాయనిక రహిత సేంద్రియ వ్యవసాయంతో నాణ్యమైన దిగుబడి పొందడమే కాకుండా నేలలో కర్బన శాతం, సూక్ష్మ పోషకాలు అధికంగా పెరుగుతాయని, వరి కోత అనంతరం రెండవ పంటగా పెసర,మినుము లాంటి అపరాలు లేదా చిరుధాన్యాలు జొన్న మొక్కజొన్న వంటివి సాగు చేసుకోవాలని ఏవో తెలిపారు. వెలుగోడు మండలం పూర్తిగా వరి మొక్కజొన్న పండించే ప్రాంతం కనుక వారితోపాటు వరిగడ్డి మొక్కజొన్న లో కాండం ఇతర భాగాలు ఫ్యాక్టరీలకు బయో డీజిల్ కొరకు డిమాండ్ ఉన్నందున రైతులు సాంకేతిక పరిజ్ఞానంతో ఆర్థికంగా లబ్ధి పొందాలని రైతులను కోరారు. అలాగే ఎన్.పి.ఎస్.ఎస్ యాప్ ద్వారా వివిధ పంటల్లోని చీడపీడలు నమోదు చేస్తున్న రైతు సేవ కేంద్రం సిబ్బంది ఈ కార్యక్రమంలో ఏవోతో పాటు వ్యవసాయ విస్తరణ అధికారి రామకృష? పలువురు రైతులు పాల్గొన్నారు.



# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అభినందనీయం.

**నిమ్మకాయల మోహన్.**

**టిడిపి సీనియర్ నాయకులు.**



**నందికొట్కూరు జనవరి 5 పల్లె వెలుగు** రాష్ట్రంలో 475 ప్రభుత్వ కళాశాలలో 1.48 లక్షల మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో అమలు చేయడం అభినందించదగిన విషయమని టిడిపి సీనియర్ నాయకుడు నిమ్మకాయల మోహన్ అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల చిన్న విద్యార్థిని విద్యార్థుల సంక్షేమం కోసం ఇలాంటి పథకాలు ప్రవేశ పెట్టడం ఎంత శుభ పరిణామన్నారు. పేద బడుగు బలహీన వర్గాల కు చెందిన విద్యార్థులు ఉన్నత విద్య అవకాశాలను పొందలేక పోవడానికి కారణం గత వైసిపి పాలకుల నిర్లక్ష్యమేనన్నారు. నేడు ప్రభుత్వం కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు అందిస్తూ విద్యార్థుల అభివృద్ధికి పాటుపడడం, ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వృద్ధులను వితంతు వికాలాంగులను, మరియు సంక్షేమ పథకాలతో ప్రజలను ఆదుకున్న ఘనత సీఎం నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని వారు కొనియాడారు.

# రైతులకు నాణ్యమైన పైపులను అందించడమే సుప్రీం కంపెనీ ప్రధాన ధ్యేయం.సేల్స్ ఆఫీసర్.

**నంద్యాల జిల్లా :-బనగానపల్లె ప్రతినిధి:- డిసెంబర్ 06 పల్లె వెలుగు** ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతు సోదరుల అభివృద్ధికై నాణ్యమైన పైపులను అందించాలని ఉద్దేశంతోనే భారత దేశంలోనే సుప్రీం పైపుల కంపెనీ 1956 లో ఏర్పాటు చేసిందని ఆ కంపెనీ సేల్స్ మేనేజర్ నరసింహ పేర్కొన్నారు.

బనగానపల్లె పట్టణంలోని కంకర గూడెం రెడ్డి డిగ్రీ కళాశాల నందు ఆదివారం పైపుల రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ప్లంబర్ మరియు మోటర్ మెకానిక్ ల మిత్రుల సమావేశం నిర్వహించార

ప్రముఖ దిగ్గజ మోటార్ల కంపెనీ అయిన ఆక్వా గ్రూప్ టెక్స్మో మోటార్ మరియు సుప్రీం పైప్స్ డీలర్ నంద్యాల కు చెందిన శ్రీ హనుమాన్ హార్డ్వేర్స్ వారి సహకారంతో బనగానపల్లె పట్టణానికి చెందిన శ్రీ వాణి ట్రేడర్స్ యాజమాని పైపుల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణంలోని కెజీఆర్ కాంప్లెక్స్ నందు ప్లంబర్స్ మరియు మోటర్ మెకానిక్ ల మిత్రుల ఆత్మీయ సమావేశ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కంపెనీ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి మంచి ఇల్లు కట్టుకొని జీవించాలని ఆశ ఉంటుంది. అందుకోసం ప్రతి ఇంట్లో ఎంతో నాణ్యతమైన సుప్రీం పైపులు మరియు టెక్స్మో మోటార్ లు వాడితే మీకు జీవితాంతం ఉంటాయని అన్నారు. ముఖ్యంగా రైతులు తమ పొలాలలో బోర్లు వేయిస్తున్నారని అలాంటివారు వెయ్యి అడుగుల లోతు వరకు బోర్లు నిర్మించిన వాటిలో నిర్మించే పైపులను నాణ్యతగా సులభతరంగా అమర్చి ఎందుకు సుప్రీం కంపెనీ నాణ్యమైన పైపులను తయారు చేస్తుందని పేర్కొన్నారు అలాగే ఇంటిపైన నిర్మించే నీటి ట్యాంకులు కూడా ఐదు సంవత్సరాల వరకు ఏ విధంగా నష్టం జరగకుండా నీటి ట్యాంకులు తయారు చేస్తున్నట్లు తెలిపారు అనంతరం పైపుల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్లంబర్ మిత్రులందరు కలిసిమెలిసి ఉండాలని అలాగే షాపు యాజమానులకు మీ సహకారం ఎల్లప్పుడూ ఉండాలని మీరు బాగుంటేనే మేము బాగుంటామని అన్నారు.ఈ సందర్భంగా మోటర్ మెకానికులు లక్ష్మయ్య ఓబుల్ రెడ్డి ఐ డి సి సుబ్బారెడ్డి లను ఘనంగా సన్మానించారు పైపుల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సమావేశానికి వచ్చిన ప్లంబర్లకు బహుమతి అందజేసి విందు ఏర్పాటు చేశారు ..




# టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం...



**వెలుగోడు జనవరి 05 పల్లె వెలుగు** వెలుగోడు లో రికార్డు స్థాయిలో 5800 పైగా సభ్యత్వ నమోదు ను చేసినట్లు పట్టణ అధ్యక్షుడు ఖలీల్ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎం శంకర్ రెడ్డి, ఖలీల్ మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ముల్ల వీధిలో ఆదివారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించామన్నారు. ప్రజలు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కోసం స్వఛ్ఛందంగా ముందుకు రావడం హర్షించదగ్గ విషయమన్నారు .ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు,యోగేష్ గౌడ్, నాగరాజు నాయక్, మస్తాన్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# షాకిచ్చిన ఓయో.. ఇకపై అలాంటి వారికి నో ఎంట్రీ

ఓయో.. ఈ పేరు వింటే అందరికీ గుర్తొచ్చే విషయం ఒకటే. మేజర్లు.. అంటే పద్దెనిమిదేళ్లు నిండిన ఎవరైనా సరే ఆధార్ కార్డ్ చూపించి రూమ్ బుక్ చేసుకోవచ్చు. ప్రేమ జంటలు ఏకాంతంగా గడిపేందుకు ఓయో చక్కటి అవకాశంగా మారింది. ఏమైందో ఏమోగానీ కొత్త ఏడాదిలో ఓయో ఓ కొత్త రూల్ తెచ్చింది. ఇప్పటివరకు రూమ్ బుక్ చేసుకునే జంటలకు పెళ్లి అయిందా కాలేదా అనే విషయం ఓయో పట్టించుకోలేదు.

ఇద్దరూ మేజర్లు అయితే చాలని భావించింది. తాజాగా దీనికి చెక్ పెట్టాలని ఓయో సీఈవో రితేశ్ అగర్వాల్ నిర?యించారు.

ఇకపై పెళ్లికాని జంటలకు రూమ్ ఇచ్చేది లేదని బుకింగ్ సదుపాయాన్ని ఎత్తేశాడు. బుకింగ్ సమయంలోనే వివాహానికి సంబంధించి తగిన ఆధారాన్ని చూపించాలని స్పష్టం చేశారు.

ఈమేరకు ఓయో చెక్ ఇన్ రూల్స్ లో మార్పులపై కంపెనీ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేసింది. మారిన రూల్స్ ప్రకారం.. ఇకపై పెళ్లికాని జంటలు రూమ్ బుక్ చేసుకునే అవకాశం లేదు

# జనవరి 10న వైకుంఠ ఏకాదశికి టిటిడి స్థానిక ఆలయాలలో విస్తృత ఏర్పాట్లు

**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 5 పల్లె వెలుగు** జనవరి 10వ తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని టిటిడి స్థానిక ఆలయాలలో భక్తుల సౌకర్యార్థం విస్త ృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అన్ని ఆలయాల్లో ప్రత్యేక క్యూలైన్లు, చలువ పందిళ్లు, రంగవల్లులు తీర్చిదిద్ది వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించనున్నారు.

**నందలూరు శ్రీ సౌమ్యనాథస్వామివారి ఆలయంలో...**

అన్నమయ్య జిల్లా నందలూరు మండల కేంద్రంలోని శ్రీ సౌమ్యనాథస్వామివారి ఆలయంలో జనవరి 10న వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఉదయం 5 గంటలకు ఉత్తర ద్వారా దర్శనం, ఉదయం 8.30 గంటలకు లక్ష తులసీ అర్చన నిర్వహించనున్నారు. జనవరి 11న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 8.45 గంటలకు గ్రామోత్సవం నిర్వహించనున్నారు. జనవరి 13న గోదా కల్యాణం, జనవరి 15న పార్వేట ఉత్సవం జరుగనుంది.

**ఆవులపల్లి శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో...**

చిత్తూరు జిల్లా సోమల (మం)లోని ఆవులపల్లి శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జనవరి 10న వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఉదయం 3 నుండి 3.30 గంటల వరకు తిరుప్పావై జరుగనుంది. అనంతరం ఉదయం 5 నుండి రాత్రి 10 గంటల వరకు భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. రాత్రి 7 నుండి 10.30 గంటల వరకు స్వామి అమ్మవార్లు తిరుచ్చిపై విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు.

**బొర్రగమంద** ...చిత్తూరు జిల్లా సదుం ( మం)బొర్రగమంద శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జనవరి 10న వైకుంఠ ఏకాదశి, 11న ద్వాదశి పర్వదినాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఉదయం 3 నుండి 3.30 గంటల వరకు తిరుప్పావైతో స్వామివారిని మేల్కొలిపి, ధనుర్మాస కైంకర్యాలు, అభిషేకం నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 5 నుండి రాత్రి 10 గంటల వరకు భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. రాత్రి 7 నుండి 10.30 గంటల వరకు స్వామి అమ్మవార్లు తిరుచ్చిపై విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. జనవరి 11న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 9 నుండి 10 గంటల వరకు స్నపన తిరుమంజనం, చక్రస్నానం నిర్వహించనున్నారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గ్రామోత్సవం జరుగనుంది.

**పుంగనూరులో** .... పుంగనూరులోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వేకువ జామున 12.05 నుండి 12.30 గంటల వరకు తిరుప్పావైతో స్వామివారిని మేల్కొలిపి, ధనుర్మాస కైంకర్యాలు నిర్వహిస్తారు. తెల్లవారు జామున 2 నుండి రాత్రి 10.30 గంటల వరకు భక్తులను వైకుంఠ ద్వారా దర్శనానికి అనుమతిస్తారు. సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు తిరువీధి ఉత్సవం జరగనుంది. అనంతరం రాత్రి కైంకర్యాలు నిర్వహిస్తారు.

**రాజనాల బండలో** ... చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం వెంగలపల్లి గ్రామంలోని రాజనాలబండ శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి మరియు శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని ఉదయం 5.30 నుండి 6.30 గంటల వరకు అభిషేకం నిర్వహిస్తారు. ఉదయం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు.

**మంగళంపేటలో** ....చిత్తూరు జిల్లా పులిచెర్ల (మం) మంగళం పేటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జనవరి 10న వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని ఉదయం 6 నుండి రాత్రి 8 గంటల వరకు భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. అదేవిధంగా తిరుచానూరులోని శ్రీనివాస ఆలయం, అప్పలాయగుంట లోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయం, కాకినాడ జిల్లా పిఠాపురంలోని శ్రీపద్మావతి సమేత వేంకటేశ్వరస్వామివారి ఆలయం, చిత్తూరు జిల్లా గంగవరం (మం) కీలపట్ల శ్రీ కోనేటిరాయస్వామివారి ఆలయం, బెంగుళూరు, హైదరాబాద్, విశాఖపట్నం, అమరావతిలలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయాల్లో వైకుంఠ ఏకాదశికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

# బదిరుల సంక్షేమ సంఘం ఏర్పాటు



**నంద్యాల ప్రతినిధి. జనవరి 05 . పల్లె వెలుగు** :నంద్యాల జిల్లాలోని నంద్యాల పట్టణంలో స్థానిక వివేకానంద ఆడిటోరియం నందు నంద్యాల జిల్లా బదిరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శశి కుమార్ ఎలక్షన్ ఆఫీసర్ గా, ఇరాసే ఎగ్జిక్యూటివ్ నెంబర్ రిటర్నింగ్ ఆఫీసర్ గా వ్యవహరించి జిల్లా బదిరుల సంక్షేమ సంఘాన్ని ఓటింగ్ ద్వారా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.అధ్యక్షులుగా సుబుల్ భాష ను, ప్రధాన కార్యదర్శిగా వాసి శ్యాం ప్రసాద్ ను, కోశాధికారిగా స్వప్నల్ ను, ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్,సహాయ కార్యదర్శిగా హబీబుల్లా ఈసీ మెంబర్స్ గా రాము,రామయ్య అజిమ్,భాష అరిసా, వీరభద్రా చారి, రామాంజనేయమ్మ ను ఎన్నుకోవడం జరిగినది. నూతనంగా ఎన్నికైన కమిటీ తమ మీద నమ్మకంతో ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ పదురుల్ల సంక్షేమ సంఘం కు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ హక్కుల కోసం క ృషి చేస్తామని తెలపడం జరిగినది.

# కార్మిక నాయకుడు కామ్రేడ్ పి. సూర్య నారాయణ వర్ధంతి.

## సూర్యనారాయణ ఆశయాలను సాధిద్దాం - సిపిఎం - సీఐటీయు.





**బేతంచెర్ల జనవరి 5 పల్లె వెలుగు** కామ్రేడ్ పి.సూర్యనారాయణ 37వ వర్ధంతి సందర్భంగా బేతంచెర్ల పట్టణంలోని లారీ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో ఆదివారం,ఆయన చిత్ర పటానికి పూలామాల వేసి సిపిఎం, సీఐటియు నాయకులు, సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వై.ఎల్లయ్య,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మధుశేఖర్,సీఐటీయూ మండల కార్యదర్శి రహం తుల్లా లు మాట్లాడుతూ సూర్యనారాయణ బేతంచెర్ల మండలంలోని గ్రామాలలో సిపిఎం పార్టీ బలోపేతం కొరకు ఎంతో క ృషి చేశారని, ఆయన కార్మికుల శ్రేయస్సు కోసం ఎంతో క ృషి చేశారని వారన్నారు.కార్మికుల సమస్యలపై నిత్యం పోరాడేవారని,అలాంటి సమయంలో కొంతమంది కాంగ్రెస్ నాయకులు,పెత్తందారులు, భూస్వాములు కలిసి,కార్మికుల సమస్యల పైన, యాజమాన్యంను నిలదీస్తున్నారని,సూర్యనారాయణ అడ్డుగా ఉన్నాడని, సూర్యనారాయణ ను 1988 జనవరి 5 నతేదీన కాంగ్రేస్ నాయకులు,పెత్తందారులు, భూస్వాములు కలిసి, గుండాలను పంపించి సూర్యనారాయణ బాంబుల తో హత్య చేశారని వారుతెలిపారు .కామ్రేడ్ పి.సూర్యనారాయణ ఆశయాల కోసం,సిపిఎం పార్టీనాయకులు, సభ్యులు,సీఐటీయూ కార్మిక సంఘాల నాయకులు,సభ్యులు ఆయన అడుగుజాడల్లో నడిచి పార్టీని, కార్మిక వర్గాన్ని,మరింత బలోపేతం చెయాలని, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కలిసికట్టుగా పోరాటాలు చేసి, మన డిమాండ్లను సాధించుకోవాలని పిలుపునిచ్చారు అదే కామ్రేడ్ పి. సూర్యనారాయనకు ఇచ్చే ఘననివాలి అని అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు,సిఐటియు నాయకులు,కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో జరిగిన హైందవ శంఖరావ సభలో పాల్గొన్న చాగలమర్రి వాసులు.



**చాగలమర్రి. జనవరి 05 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామం నుంచి దాదాపుగా 150 మందికి పైగా స్థానిక అయ్యప్ప స్వామి దేవస్థానం నుంచి జై శ్రీరామ్ ట్రావెల్స్ ఆధ్వర్యములో విజయవాడ కేసరపల్లి లో జరిగిన హైందవ శంఖారావం సభకు బయల్దేరి విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు శివశంకర్ మాట్లాడుతూ హైందవ శంఖారావం అంటే హిందువుల ఐక్యత అని దేవాలయాల పరిరక్షణ అని తెలిపారు. సల్లా నాగరాజు మాట్లాడుతూ హైందవ శంఖారావం సభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కనీవినీ ఎరగని రీతిలో ఎన్నుడు లేనివిధంగా దాదాపుగా 10 లక్షల హిందువులకు పైగా సభకు చేరుకొని దాదాపుగా 175 మంది పీఠాధిపతులతో సభ ప్రారంభం అయిందని , బోజన వసతి ఏర్పాట్లను కూడా ఎవరికీ ఎలాంటి ఇబ్బందీ లేకుండా పోలీస్ సిబ్బందితో అవాంచనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు అన్నారు.ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు , విశ్వహిందు పరిషత్ సభ్యులు , రాష్ట్ర స్వయం సేవక్ సంఘ్ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.



# దేశంలో గొప్ప పదవులు ఉన్న వారంతా మాతృభాషలో చదువుకున్న వారే: మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు





**హైదరాబాద్: చీఫ్ బ్యూరో జనవరి 5 పల్లె వెలుగు** తెలుగు భాషకు మనమంతా వారసులమని.. దానిని భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మనపైనే ఉందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. మన మాత ృభాషను మనం ప్రేమించకపోతే ఇంకెవరు ప్రేమిస్తారని ఆయన ప్రశ్నించారు. మాత ృభాషలో మాట్లాడడం అందరికీ అలవాటుగా మారాలన్నారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న అంతర్జాతీయ తెలుగు సమాఖ్య మహాసభలకు ఆయన హాజరై మాట్లాడారు. తన ఉన్నతికి తెలుగు వెలుగే కారణమన్నారు.

దేశంలో గొప్ప పదవుల్లో ఉన్నవారంతా మాత ృభాషలో చదువుకున్నవారేనని చెప్పారు.

# శ్రీశైల దేవస్థానం లో సాంస్కృతిక కార్యక్రమాలు





**శ్రీశైలం. జనవరి 05 . పల్లె వెలుగు** :శ్రీశైల దేవస్థానం లొ సాంస్క ృతిక కార్యక్రమాలు దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా ఆదివారం లిక్షితా న ృత్య కళాశాల, నందికొట్కూరు వారిచే సంప్రదాయ న ృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఆదివారం సాయంకాలం నుండి ఈ సంప్రదాయ న ృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమములో ప్రణవాకారం, శివపాదమంజీరనాదం, నాగేంద్రహారాయ, మహిషాసుర మర్ధిని, శివ తాండవం, శంభో శివ శంభో తదితర గీతాలకు ఎస్. జక్షిత్, లిక్షితాశ్రీ, సహస్ర, శ్రీశరణ్య, హిమవర్షిణి తదితరులు న ృత్యప్రదర్శన చేశారు.శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో నిర్వహించబడుతున్నాయి.





# అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ కెమెరాలతో నిఘా. ఏర్పాటు

**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 5 పల్లె వెలుగు** ఆళ్లగడ్డడి.ఎస్.పి రవికుమార్ ఆదేశాల మేరకు ఆదివారం పట్టణ పరిధిలోని శివారు ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు డ్రోన్ కెమెరాలతో గట్టి నిఘా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణంలోని స్టేడియం సమీపంలో బహిరంగ మద్యపానం సేవిస్తున్న యువకులు డ్రోన్ కెమెరాలను చూసి పరారయ్యారు. ఈ సందర్భంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న పలువురిపై పోలీసులు కేసులు నమోదు చేసినట్లు వారు తెలిపారు



# హిందూ స్మశాన వాటిక - వైకుంఠ రథం - పరిష్కారం.



**నంద్యాల ప్రతినిధి. జనవరి 05 . పల్లె వెలుగు** :నంద్యాల బస్టాండ్ సమీపంలో ఉన్న ఆంజనేయస్వామి గుడి పక్కన హిందూ స్మశాన వాటికకు వైకుంఠం వెళ్లేందుకు ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు చిన్మయ మిషన్ స్కూల్ నందు సమావేశం జరిగినది. నంద్యాల న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షులు రావినూతల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో బైటి పేటకు చెందిన దాదాపు 200 మంది పాల్గొన్నారు. సమస్యలను ప్రశాంత వాతావరణంలో విన్నవించుకొని సామరస్యంగా పరిష్కరించడమైనది. ఎన్నో సంవత్సరాలుగా స్మశానమునకు వైకుంఠ రథం ద్వార వెళ్లడానికి మార్గంలో ఆటోలు, సైకిళ్లు, మంచాలు, బాత్రూంలు, వంట సామాన్లు, మొదలగు అడ్డంకుల వలన ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు.ఈ సమస్య న్యాయస్థానం వరకు వెళ్ళినది.సమస్యను పరిష్కరించడానికి ప్రశాంత వాతావరణం లో వైకుంఠ రథం పోవడానికి కావలసిన 18 అడుగుల రోడ్డు నందు ఎటువంటి ఆటంకములు, అడ్డంకులు లేకుండా ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అడ్డంకులు లేకుండా చేస్తామని ఈ మాటకు మేము కట్టుబడి ఉంటామని ఇందుకు సహకరిస్తామని ఇది అమలు జరిపే బాధ్యత మేము వహిస్తామని బైటి పేట ప్రజలు స్వఛరేదంగా తెలిపి సమస్యను పరిష్కరించుకున్నారు. ఈ సమావేశంలో చిన్నయ్య స్కూల్ అధ్యక్షులు కసెట్టి క ృష?మూర్తి , కె . శ్రీనివాసరావు, కే వెంకటేష్ బాబు, మేడ రామ రాజశేఖర్, రామచంద్ర మూర్తి, శేగు నాగేశ్వర్, బాబురావు, మారం శేషయ్య, బొగ్గరపు ఆంజనేయులు, లక్ష్మీ నరసింహ మరియు బైటి పేట వాస్తవ్యులు జి మద్దయ్య,, ఎన్ బీముడు, ఎన్ ఏ సుబు, జి జానీ, పి నరసింహ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులు ఎస్ఐ ఆర్ సురేష్ మరియు సిబ్బంది హాజరై సమావేశాన్ని దిగ్విజయం చేయడం జరిగింది. ఇందుకు సహకరించిన మీడియా ప్రతినిధులకు, పోలీస్ సిబ్బందికి, అన్ని కుల సంఘాలకు,తదితరులకు రావినూతల దుర్గాప్రసాద్ అభినందనలు తెలియజేశారు

# రోటరీ క్లబ్ ఆఫ్ మిడ్ టౌన్ ఆధ్వర్యంలో సైకిల్ పంపిణీ





నంద్యాల బ్యూరో. జనవరి 05 . పల్లె వెలుగు ):నంద్యాల రోటరీ క్లబ్ ఆఫ్ మిడ్ పాయింట్ టౌన్ ఆధ్వర్యంలో నిరుపేద బాలికలకు సైకిల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు.ఈ సందరరేగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవలు అన్ని దేశాలలో విస్తరించి ఉన్నాయని.నంద్యాల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చదువుకునే నిరుపేద బాలికలకు సైకిల్ పంపిణీ చేయడం మంచి శుభ పరిణామం అని గతంలో కూడా ఇలాంటి ట్రై సైకిల్లు పంపిణీ , కుట్టుమిషన్లు పంపిణీ , కంటి అద్దాలు , చెవిటి మిషన్ ను రోటరీ క్లబ్ ద్వారా పంపిణీ చేయడం జరిగిందని ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు ఎన్నో చేసి సమాజానికి మంచి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అధ్యక్షులు మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, సెక్రటరీ కామిని బాలక ృష?, పీడీజీలు కల్లూరి రామలింగా రెడ్డి, కందుకూరి శ్రీరామమూర్తి, చిన్నపరెడ్డి, మాజీ అధ్యక్షులు గోళ్ళ జయక ృష?, సుధా మోహన్ రెడ్డి, కైలాస్ నాథ్ రెడ్డి, విజయ శేఖర్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, మామిడి మధుసూదన్ రావు, కండే హరినాథ్, మలేపాటి రాజశేఖర్, రాగి రమేష్, సీనియర్ సభ్యులు వివేకానంద రెడ్డి, లక్ష్మి నారాయణ, జనార్ధన్, దండే దస్తగిరి, రోటరీ మిడ్ టౌన్ అధ్యక్షులు కిరణ్ కుమార్ రెడ్డి, సభ్యులు అయ్యన్న, తిమారెడ్డి, సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## అర్హులైన ప్రతి ఒక్కరికి కార్పొరేషన్ పథకాలు అందించాలి..

### ఎం.పి బస్తిపాటి నాగరాజు



కర్నూలు పల్లె వెలుగు ...అర్హులైన ప్రతి ఒక్కరికి కార్పొరేషన్ పథకాలను అందించాలని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అధికారులను కోరారు.. నగరంలో ని ఎం.పి కార్యాలయంలో బీ.సీ కార్పొరేషన్ ఈ.డి జాకీర్ హుస్సేన్ ఎం.పి నాగరాజును మర్యాద పూర్వకంగా కలిశారు... ఈ సందరరేగా ఎం.పి బీ.సీ కార్పొరేషన్ పథకాల పై ఈ.డీ తో చర్చించారు... అనంతరం ఎం.పి నాగరాజు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం కార్పొరేషన్లను నిర్వీర్యం చేయడంతో అనేక మంది యువత ఉపాది కోల్పోయారన్నారు.. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మళ్ళీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ నిధులను మంజూరు చేస్తూ ఉపాధిఅవకాశాలుకలిపిస్తుందున్నారు...ఇక అర్హులైన ప్రతి ఒక్కరు కార్పొరేషన్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎం.పి కోరారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామక ృష?, 8వ వార్డు కార్పొరేటర్ పరమేష్ పాల్గొన్నారు..

## శ్రీశైల దేవస్థానం లో లోకకల్యాణంకోసం పల్లకీ ఉత్సవం



శ్రీశైలం. జనవరి 05 పల్లె వెలుగు శ్రీశైల దేవస్థానం పల్లకీ ఉత్సవం లోకకల్యాణంకోసం దేవస్థానం ఆదివారం రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించారు.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర?మి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి.ఆ తరువాత పల్లకీ ఉత్సవం జరిపించబడుతుంది.



## వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో నిర్దేశిత సమయంలోనే దర్శనాలు

### -టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు



తిరుమల. జనవరి 05 .పల్లె వెలుగు పది రోజుల వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో వేచి ఉండే సమయాన్ని నివారించేందుకు టోకెన్లు, టికెట్లపై నిర్దేశించిన సమయం ప్రకారం మాత్రమే భక్తులను దర్శనాలకు అనుమతిస్తామని టీటీడీ చైర్మన్ శ్రీ బి.ఆర్.నాయుడు మరోసారి స్పష్టం చేశారు. ఆదివారం ఉదయం ఆయన తిరుమలలోని శ్రీవారి ఆలయ మాడ వీధుల్లో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ భక్తులు సంయమనం పాటించి తిరుపతిలో జారీ చేయనున్న ఎస్ఎస్ డీ టోకెన్లు పొందాలని కోరారు. గత అనుభవాలను ద ృష్టిలో ఉంచుకొని ఈసారి వైకుంఠ ఏకాదశికి అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారని చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసేందుకు టీటీడీ యంత్రాంగం విశేష క ృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ వీజీవో శ్రీ సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## హిందూ దేవాలయాలకి స్వయం ప్రతిపత్తి కావాలి



గన్నవరం . జనవరి 05 ..పల్లె వెలుగు దేవాలయాలపై దాడులు పెరిగాయని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఆరోపించారు. దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కావాలని చెప్పారు. ఆలయాల్లో అన్యమతస్తులు పెరిగారని ఆరోపించారు. గన్నవరం, కేసరపల్లి లైలా గ్రీన్ మెడోస్ ప్రాంగణంలో ఇవాళ (ఆదివారం) హైందవ శంఖారావం సభ జరిగింది. ఈ సభలో వీహెచ్‌పీ జాతీయ ప్రతినిధులు, బీజేపీ నేతలు, మఠాధిపతులు, పీఠాధిపతులు, స్వామీజీలు పాల్గొన్నారు. ఈ సభలో దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొని మాట్లాడారు. హిందూ ధర్మం, సంప్రదాయాలను కాపాడాలని చెప్పారు. దేవాలయాలకు రక్షణ కల్పించాలని పురందేశ్వరి పేర్కొన్నారు.1987లో చేసిన దేవాదాయ, ధర్మాదాయ చట్టం మన ఆలయాల పాలిట శాపంగా మారిందని మాజీ సీఎస్, ఎల్వీ.సుబ్రహ్మణ్యం ఆరోపించారు. మన ఆలయాల వ్యవస్థను నిర్వీర్యం చేసిందని అన్నారు. దేవాదాయ, ధర్మాదాయ చట్టాన్ని తెచ్చి అర్చకుల హక్కులను కాలరాశారని మండిపడ్డారు. 1987లో తెచ్చిన చట్టం మన ఆలయాల ధ్వంసానికి కారణమైందని ఎల్వీ.సుబ్రహ్మణ్యం అన్నారు.

## ఆదివారం ఎస్ కోత్తురు గ్రామంలో ఎవ్వరూ మాంసాహారాన్ని తినరు-మద్యం సేవించరు.

పాణ్యం . జనవరి 05 . పల్లె వెలుగు :ఆదివారం వచ్చిందంటే చాలా మందికి మాంసాహారం లేనిదే ముద్ద దిగదు. కొందరికైతే గొంతులో మద్యం చుక్క పడాల్సిందే. కానీ నంద్యాల జిల్లా ఎస్.కొత్తూరు గ్రామ ప్రజలు మాత్రం ఎన్నో ఏళ్లుగా ఎంతో నియమనిష్టలతో ఉంటున్నారు. గ్రామంలో ఎవరైనా మరణించినా.ఆదివారం మాత్రం అంత్యక్రియలు నిర్వహించరు. ఆ మరుసటి రోజు గానీ, ఆ తర్వాత గానీ అంత్యక్రియలు నిర్వహిస్తారు. ఆ గ్రామంలోని ఆలయ గరగుడికి పైకప్పు కూడా ఉండదు. ఇలాంటి ఎన్నో ప్రత్యేకతలున్న ఈ గ్రామానికి, ఆలయానికి ప్రతి ఆదివారం వేలాది మంది ప్రజలు తరలివస్తుంటారు.సుమారు నాలుగు వందల సంవత్సరాల క్రితం ఈ ప్రాంతానికి చెందిన బీరం చెన్నారెడ్డి పొలం దున్నతుండగా.. నాగలికి ఏదో రాయి అడ్డుతగిలినట్లు శబ్దం వచ్చిందట. వెంటనే అతను కంటి చూపు కోల్పోవడంతో చుట్టుపక్కల రైతులు నాగలిని వెలికి తీసి.. భూమిలో ఏముందో చూడగా పన్నెండు శిరస్సులతో నాగేంద్ర స్వామి విగ్రహం బయటపడిందంట.ఆ దారిన పోతున్న ఓ బ్రాహ్మణుడు అది సుబ్రహ్మణ్యేశ్వరస్వామి విగ్రహమని.. స్వామికి మూడు అభిషేకాలు చేస్తే రైతుకు చూపు వస్తుందని సూచించారట. దీంతో గ్రామస్తులు స్వామికి అభిషేకాలు చేయగా రైతుకు చూపు వచ్చిందని స్థల పురాణం చెబుతోంది.ఆ తర్వాత గ్రామస్తులు ఆలయాన్ని నిర్మించుకోవాలని నిర?యించగా స్వామి కలలో కనిపించి ఆలయ నిర్మాణాన్ని రాత్రి చేపట్టి తెల్లవారుజామున కోడి కూతకు ముందు ముగించాలని ఆజ్ఞాపించారట. దాంతో రాత్రి ఆలయ నిర్మాణాన్ని మొదలు పెట్టగా.. కోడి కూసే సమయానికి గరగుడి, దాని చుట్టూ గోడ మాత్రమే పూర్తయ్యిందంట. దీంతో ఇప్పటికీ స్వామి వారి గరాలేయానికి పైకప్పు ఉండదు.శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ఆదివారం ఎంతో ప్రీతికరమైన రోజుగా గ్రామస్తులు, భక్తులు భావిస్తారు. దీంతో ప్రతి ఆదివారం వారంతా ఎంతో నియమనిష్టలతో ఉంటారు. ప్రస్తుతం గ్రామంలో 200 కుటుంబాలు.. 1,000 మందికి పైగా జనాభా నివసిస్తుండగా.. ఆదివారం మాంసాహారం అస్సలు ముట్టరు. మద్యం సేవించరు. గ్రామంలో ఎవరైనా మరణించినా అంత్యక్రియలు ఆదివారం నిర్వహించరు. అలాగే ప్రతి ఆదివారం ఏపీ, తెలంగాణ, కరా?టక, తమిళనాడు రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి.. స్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటారు. కార్తీక మాసంలో ప్రతి మంగళవారం కాలసర్పదోష పూజలు జరుగుతాయి



## సోమవారం( జనవరి 6) "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" రద్దు

### -జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్

కర్నూలు బ్యూరో. జనవరి 05 . పల్లె వెలుగు :పోలీసు కానిస్టేబుల్ దేహదారుఢ్య సామర్థ్య పరీక్షల బందోబస్తు విధులలో పోలీసు అధికారులు ఉన్న కారణంగా సోమవారం జరగాల్సిన " ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమము" రద్దు చేసినట్లు కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.ఈ విషయాన్ని గమనించి ఎవరూ వ్యయ , ప్రయాసలతో కర్నూలు కోత్తపేటలోని కర్నూలు టు టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన్న ఉన్న జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" కు రావద్దని ఫిర్యాదుదారులకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



# నిరుపేద విద్యార్థులకు శ్రీశ్రీశ్రీ దివ్యజ్ఞానందగిరి చేతుల మీదుగా ఉపకార వేతనాలు అందజేత





**జమ్మలమడుగు ప్రతినిధి జనవరి 5పల్లె వెలుగు** శ్రీమద్ పెద్ద అహోబిల క్షేత్ర తొగట వీర క్షత్రియ సేవా సంఘం అన్నసత్రం అధ్యక్షులు పల్లా శేషయ్య, కమిటీ సభ్యులు మరియు విశిష్ట అతిథి శ్రీ శ్రీ శ్రీ దివ్య జ్ఞానానందగిరి స్వామీజీ ఆద్వర్యం లో నిరుపేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించే కార్యక్రమం వైఎస్ఆర్ కడప జిల్లా జమ్మలమడుగు పట్టణం శ్రీ చౌడేశ్వరి కళ్యాణ మండపం లో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఆలిండియా వీవర్స్ పెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బడిగించల చంద్రమౌళి పాల్గొన్నారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి నవభారత పౌరులుగా తీర్చి దిద్దే కార్యక్రమం లో భాగంగా తొగట వీర క్షత్రియ పెద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించి ప్రోత్సహిస్తున్న పెద్ద అహోబిల క్షేత్ర తొగటవీర క్షత్రియ సేవా సంఘం అన్నదాన సత్రం అధ్యక్షులు పల్లా శేషయ్య గారిని అభినందించారు.ఈ ఉపకార వేతనాలు పెద విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించి సమాజానికి సేవ చేయాలన్నారు. రాష్ట్రము లో దాదాపు 20 లక్షల మంది తొగట వీర క్షత్రియులు ఉన్నారన్నారు. విద్యార్థులు చదువు తో పాటు రాజకీయాల వైపు మొగ్గు చూపాలన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గ తొలి శాసన సభ్యులు చేనేత నాయకులు కుండా రామయ్య ని ఆదర్శంగా తీసుకుని చేనేతలు చట్ట సభలలో అడుగు పెట్టి చేనేత సామాజిక వర్గాల అభివృద్ధికి పాటు పడాలన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా 50 శాతం మహిళా రిజర్వేషన్లను ఉపయోగించుకొని చట్ట సభలకు ప్రాతినిధ్యం వహించాలన్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా జి శ్రీనివాసులు ఐ వి ఎస్ డిప్యూటీ డైరెక్టర్, మొరగుడి గ్రామ సర్పంచ్ చౌడం జొల్లు కొండయ్య, చౌడేశ్వరి ఆలయ కమిటీ అధ్యక్షులు గంజిగుంట తిరుమల దాసు, కమిటీ సభ్యులు కుండా తిరుమల కొండయ్య,సాన పుల్లయ్య,మద్దకం ధనుంజయ, పుణ్యమూర్తి, కాటా రామదాసు,గంజిగుంట ఈశ్వరయ్య, మదనపల్లి నరసింహులు, ఉలు వెంకట సుబ్బయ్య, వంకం లక్ష్మి నారాయణ బడిగించల నరసింహులు,పల్లా భాస్కర్, మోతుకురి శ్రీనివాసులు,పల్లా గంగారాం, పలువురు తొగట వీర క్షత్రియులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎంపిక



**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 5 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఆదివారం ఆళ్లగడ్డలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్యఅతిథిగా ఏపీసాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి నాగేంద్ర పీడీ చంద్రశేఖర్ లీగల్ అడ్వైజర్ వినోద్ కుమార్ కర్నూలు జిల్లా సాఫ్ట్ బాల్ సెక్రటరీ విజయకుమార్ పాల్గొన్నారు. ఈ సందరరేగా

నంద్యాల జిల్లా సాఫ్ట్ బాల్ చైర్మన్గా విశ్వశాంతి స్కూల్ కరస్పాండెంట్ శ్రీనాథ రెడ్డి ని వైస్ చైర్మన్ఎం.విబ్రహ్మానందరెడ్డి

అధ్యక్షుడిగా విషు?వర్ధన్ రెడ్డి

జిల్లా కార్యదర్శిగా ఉమాదేవి

ట్రెసరర్ గా సుబ్బారావు లను ఎన్నుకున్నారు.

నూతనంగా చైర్మన్గా ఎన్నికైనటువంటి శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో సాఫ్ట్ బాల్ క్రీడా ను అత్యున్నతనంగా తీర్చిదిద్దుతమని తెలియజేశారు అలాగే సాఫ్ట్బాల్ వైస్ చైర్మన్ శ్రీ ఎం వి బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ క్రీడా ఆడడం వల్ల విద్యార్థులకు శారీరక బలం మరియు మానసిక ఉల్లాసం కల్గుతుంది ఈ సాఫ్ట్బాల్ క్రీడా ద్వారా నంద్యాల జిల్లా విద్యార్థుల్లో మరింత క్రీడా వికాసత్వం పెంచుతామని తెలియజేశారు.



## కార్యకర్తలతో వైకాపా కార్యాలయానికి కొత్త కళ




**నెల్లూరు చీఫ్ బ్యూరో జనవరి 5 పల్లె వెలుగు** జనం తాకిడితో వైకాపా కార్యాలయానికి కొత్త కళ" వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య , ఆనం విజయకుమార్ రెడ్డి మేకపాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు జిల్లా అధ్యక్షులు కాకాణిని కలిసి అభినందనలు తెలియజేశారు. భారీగా తరలివస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కిటకిటలాడుతున్న వైయస్సార్సీపీ కార్యాలయం.

రాబోవు రోజుల్లో విజయం సాధించడానికి ప్రతీకగా కనిపిస్తున్న వైకాపా కార్యాలయం. జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిత్యం వందలాదిగా తరలివస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కళకళలాడుతుంది. తనను కలిసి అభినందనలు తెలియజేసిన వారందరినీ పేరుపేరున పలకరిస్తూ, ధన్యవాదాలు తెలియజేసిన కాకాణి.

## మాధవీలతపై నేను చేసిన వ్యాఖ్యలు తప్పే: జేసీ ప్రభాకర్ రెడ్డి

**న్యూ ఇయర్ వేడుకల వేళ మాధవీలతపై జేసీ వ్యాఖ్యలు**
**తీవ్ర చర్చనీయాంశంగా జేసీ కామెంట్స్**
**తాజాగా క్షమాపణలు చెప్పిన వైనం**

ఇటీవల న్యూ ఇయర్ వేడుకల సందరరేగా తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి... సినీ నటి, బీజేపీ నేత మాధవీలతపై చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశం కావడం తెలిసిందే. జేసీ కాస్త తీవ్ర స్థాయిలో స్పందించి మాధవీలతను 'ప్రాస్టిట్యూట్' (వ్యభిచారి) అని సంబోధించారు. దీనిపై సర్వత్రా విమర్శలు వచ్చాయి.

ఈ నేపథ్యంలో జేసీ ప్రభాకర్ రెడ్డి స్పందించారు. మాధవీలతపై తాను చేసిన వ్యాఖ్యలు తప్పేనని, నోరు జారానని అంగీకరించారు. మాధవీలతకు క్షమాపణలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు.

తాడిపత్రిలో మహిళల కోసం న్యూ ఇయర్ రోజున జేసీ పార్క్ లో సెలబ్రేషన్స్ ఏర్పాటు చేశారు. అయితే, జేసీ పార్క్ కు మహిళలు వెళ్లొద్దని, అక్కడి అరాచక శక్తుల వల్ల మహిళలకు అపాయం కలిగొచ్చని మాధవీలత వ్యాఖ్యానించారు. దాంతో జేసీ భగ్గుమన్నారు. మాధవీలతపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

ఈ వ్యవహారం కాస్తా జేసీ వర్సెస్ ఏపీ బీజేపీ నేతలు అన్నట్టుగా తయారైంది. జేసీ వ్యాఖ్యలను ఏపీ బీజేపీ నేతలు బాహాటంగానే ఖండించారు

## తెలుగు తమ్ముళ్లకు సంక్రాంతి పండుగ ముందే వచ్చిందా?

**కాసుల వర్షం కురుస్తున్న సి.అర్. పి.బదిలీలు?**

**బదిలీలు నిలిపివేస్తాం...2 లక్షలు ఇచ్చుకోండి?**

**ప్రతి వార్డుల్లో తెలుగు తమ్ముళ్ళ సమావేశాలు.**

**అంత ఇచ్చుకోలేము...దయచూడండి అంటున్న కొందరు సి.అర్. పి లు.**



**నంద్యాల బ్యూరో. జనవరి 05 .పల్లె వెలుగు** నంద్యాలలో కొందరు తెలుగు తమ్ముళ్లకు సంక్రాంతి పండుగ ముందే వచ్చినట్టు సంబరపడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తెలుగు తమ్ముళ్లు ఆడింది ఆట..పడింది పాటగా మారిందని తెలుస్తోంది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారుల బదిలీలు కొందరి నేతలకు చీకటి ఒప్పందాలు కలిసివచ్చిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.వివిధ ప్రభుత్వ శాఖల్లో అధికారుల హెూదాకు తగ్గ చీకటి ఒప్పందాలు జరిగినట్టు సమాచారం.చీకటి ఒప్పందాలతో పోస్టింగ్ తెచ్చుకున్న అధికారులు వారు చెప్పినట్టు లంచాలు ఇవ్వకుంటే ఒక్క పని కూడా జరిగే పరిస్థితులు కనిపించడంలేదు.నంద్యాలలో ఏ ప్రభుత్వ కార్యాలయంలో చిన్న పని కావాలన్నా మినిమం అధికారులకు 30 వేలు ఇస్తే కానీ పని జరగడం లేదని కొందరు భాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రచార మాధ్యమాల్లో ఆధారాలతో సహా బహిర్గతం చేస్తున్న కూటమి ప్రభుత్వంలో అధికారులపై చర్యలు లేకపోవడంతో భాదితులు ఇబ్బందులు పడుతున్నారు.కొందరు అధికారులు పత్రికలు,టివిలు,సోషల్ మీడియా,గ్రూపుల్లో వచ్చినా మాకేమీ కాదు,ఎన్ని రాసుకున్నా పై స్థాయిలో,నేతలకు లక్షలు ఇచ్చి పోస్టింగ్స్ తెచ్చుకున్నాం మాకేమీ కాదు,మా పై చర్యలు ఉండవని అన్ని కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారులు చెప్పకనే చెపుతున్నారు.వివరాల్లోకి వెళితే ప్రజలకు మంచిసుపరిపాలన అందించాలని కూటమి ప్రభుత్వం అన్ని శాఖలు ప్రక్షాళన చేయాలని తలంచింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని శాఖల్లో అయిదు ఏళ్ళు పని చేసిన అధికారులను బదిలీ చేశారు.ఈ నేపథ్యంలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల సమయంలో మెప్మా లో పని చేస్తున్న సి.అర్.పి.లు కొందరు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి బుజానికి వేసుకొని కొందరు పనిచేశారనే ఆరోపణలు వచ్చాయి.రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల ప్రభుత్వం కొందరు సి.అర్. పి.లను బదిలీ చేస్తున్నట్టు ఉత్తర్వులు ఇచ్చినట్టు సమాచారం.ఉత్తర్వులు వచ్చాయో లేదో ఎవరికి తెలియని పరిస్తితి.ఉత్తర్వులు బహిర్గతం చేయకుండా ప్రస్తుతం పనిచేస్తున్న సి.అర్. పి లతో కొందరు తెలుగు తమ్ముళ్లు సమావేశాలు నిర్వహిస్తున్నారు.బదిలీ కాకుండా చేస్తాం మాకు నజరానాగా 2 లక్షలు ఇస్తే బదిలీలు నిలిపివేస్తామని చర్చలు సాగిస్తున్నారు.కొందరు సి.అర్. పి లు మాత్రం మాకు మీకంటే పెద్దస్తాయి రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయి మమ్మల్ని కదిలించలేదు అని కొందరు,మరి కొందరు అంతా ఇచ్చుకోలేమూ,మాపై దయవుంచి కానికరించందని మరి కొందరు తెలుగు తమ్ముళ్ళతో చెప్పుకున్నట్టు తెలుస్తోంది.ఇక్కడే ఎందుకు ఉండాలని పట్టుబట్టడానికి కారణం అన్ని శాఖల్లో లేని ఆదాయం సి.అర్. పి లకు ఉండడమే ప్రధాన కారణం.ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి పొదుపు సంఘాల ఏర్పాటు చేశారు.సంఘాలను బలోపేతం చేయడానికి మెప్మ కార్యాలయం ఏర్పాటు చేసి సి.ఎం.ఎం...సి.ఓ..సిఐ.అర్. పి లను నియమించారు.పట్టణంలో అన్ని వార్డుల్లో దాదాపు 4 వేల గ్రూపులు ఏర్పడ్డాయి.ఒకొక్క గ్రూపులో 10 మంది సభ్యులు ఉంటారు.గ్రూపు సభ్యులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం తక్కువ వడ్డీతో రుణాలు ఇచ్చే సౌకర్యం కలిగింది.మహిళలు బ్యాంక్ ల్లో రుణాలు తీసుకొని వారి స్థాయికి తగ్గ వ్యాపారాలు చేసుకొని హాయిగా ఉండే వారు.గ్రూపులు పెరిగిపోవడం,బ్యాంక్ రుణాలు ఇవ్వడం,ప్రభుత్వాలు అధికారం కోసం రుణ మాఫీలు ప్రకటించడంతో కొందరు మహిళలకు రుణ మాఫీ వరంగా మారింది.ఈ నేపథ్యంలోనే సి.అర్. పి.లకు కనిపించని ఆదాయం లక్షల్లో కనిపించింది.ఒక గ్రూప్ కు బ్యాంక్ అధికారులు 10 లక్షలు లోన్ ఇస్తే ఆ గ్రూప్ కు చెందిన సి.అర్.ఫి కి 10 లక్షల లోన్ కు 10 వేలు గ్రూపు సభ్యులు అందరూ లంచం ఇవ్వాల్సిందే.లంచం ఇవ్వకపోతే లోను ఇప్పించారని గ్రూప్ సభ్యులు వారికి వచ్చే లోని ఆధారంగా వారికి లంచాలు ఇస్తున్న విషయం అందరికి తెలిసిన విషయమే.లక్షలు గడుస్తున్న సి.అర్. పి లు ఇతర ప్రాంతాల్లో నంద్యాల మాదిరిగా గ్రూపు లు ఉండవని ఆదాయం పోతుందని గ్రహించినట్లు సమాచారం.ఈ విషయాన్ని తెలుగు తమ్ముళ్లు కనిపెట్టి సమావేశాలు ఏర్పాటు చేసి భేర సారాలు మొదలు పెట్టారు.నాయకులకు తెలియకుండా గుట్టు చప్పుడు కాకుండా చేస్తుండడం విశేషం.నిన్న ఒక ప్రాంతంలో జరిగిన సమావేశంలో ఒక సి.అర్. పి.బదిలీ విషయంలో తెలుగు తమ్ముళ్ళ మధ్య విభేదాలు రావడంతో అసలు విషయం బయట పడింది.ప్రధానంగా నంద్యాల పట్టణంలో ఉన్న సి.అర్. పి లకు అందరి కంటే ఆ సి.అర్. పి కి రాజకీయ అండదండలు పుష్కలంగా ఉన్నాయని,వారు చెప్పిందే విధంగా నడుస్తుందనే గుస,గుసలు వినిపిస్తున్నాయి.కొన్ని ప్రాంతాల్లో సమావేశాలకు సి.ఎం.ఎం.తో పాటు సి.ఓ లు హాజరయ్యి సి.అర్. పి.ల బదిలీల్లో తెలుగు తమ్ముళ్లకు సహాయ సహకారాలు అందిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.సమావేశాల ఫోటోలు కె.ఎస్.కె.న్యూస్ వద్ద ఉన్న సమావేశాల్లో అందరూ మహిళలు కావడంతో ఫోటోలు పెట్టడం లేదు. ఏది ఏమైనా తెలుగు తమ్ముళ్లకు సంక్రాంతి పండుగకు ముందే సి.అర్. పి ల బదిలీలు తెలుగు తమ్ముళ్లకు ముందే సంక్రాంతి పండుగ వచ్చినట్టు అయ్యింది.పని ఒత్తిడి వల్ల నిన్న ఇవ్వాల్సిన వార్త ఈ రోజు ఇస్తున్నాను.ముఖ్యంగా ఈ వార్తకు సంబంధించిన ఆధారాల ఫోటోల కోసం వేచి ఉన్నాను.

...రైతుల వద్ద ముక్కు పిండి లంచాలు వసూళ్లు చేస్తున్న ఒక శాఖపై లో త్వరలో మీ కోసం

# రోటి క్లబ్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు రోటరీ క్లబ్ అధ్యక్షులు రామ కృష్ణారెడ్డి





## ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఓబులం ప్రసాద్ కు సన్మానం

**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 5పల్లె వెలుగు** రోటరీ క్లబ్ సాధారణ సమావేశం ఆదివారం రోటరీ క్లబ్ సమావేశ మందిరంలో ప్రారంభమైంది అధ్యక్ష కార్యదర్శులు ఉమ్మడి రామక ృషా?రెడ్డి ప్రధాన కార్యదర్శి రత్న రాజు ఆధ్వర్యంలో ఇటీవల రోటరీ మాజీ అధ్యక్షులు పాపి రెడ్డి గారి సతీమణి మ ృతి చెందారు ఈ సందరరేగా రెండు నిమిషాలు మౌనం పాటించారు అనంతరం అధ్యక్షులు రామక ృషా?రెడ్డి రోటరీ క్లబ్ కార్యక్రమాల గురించి వివరించారు అనంతరం రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు దేవిశెట్టి హరీష్ బాబు తిరుపతి తదితర ప్రాంతాల్లో జరిగే రోటరీ క్లబ్ జాతీయ సమావేశాల గురించి క్లుప్తంగా వివరించారు అనంతరం ఆళ్లగడ్డ రోటరీసభ్యులు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందరరేగా సీనియర్ పాత్రికేయులు ఓబులం ప్రసాద్ గారిని (మా టీవీ) ఆదివారం నాడు ఆళ్లగడ్డ పట్టణంలోని రోటరీ క్లబ్ భవనం నందు రోటరీ క్లబ్ అధ్యక్షుడు రామక ృషా?రెడ్డి ప్రధాన కార్యదర్శి రత్నరాజు ప్రముఖ పారిశ్రామికవేత్త రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు టీఎంసీ వేణుగోపాల్ రిటైర్డ్ అధ్యాపకులు శంకర్ రెడ్డి రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రోటి క్లబ్ మాజీ అధ్యక్షులు దేవిశెట్టి హరిబాబు శబరి సత్యం బ్యాంకు విశ్రాంత ఉద్యోగి కెవి సుబ్బారెడ్డి మరియు తెలుగు లెక్చరర్ పిచ్చల మల్లేశ్వర్ రెడ్డి న్యాయవాది సుబ్బారెడ్డి ప్రముఖ డాక్టర్ సుబ్రహ్మణ్యం సభ్యులు బైసాని రవి ప్రకాష్ ఇతర సభ్యులు ప్రముఖులు పాల్గొన్నారు ఈ సందరరేగా పలువురు ప్రసంగించారు. జర్నలిస్టుగా తనను ప్రతి ఒక్కరి ప్రోత్సహించినందుకు అలాగే రాష్ట్ర జర్నలిస్టు స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన సందరరేగా రోటరీ క్లబ్ సభ్యులందరూ తనను సన్మానించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ గారి పశ్చిమగోదావరి జిల్లా పర్యటన వివరాలు...

**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 5పల్లె వెలుగు**

జనవరి 6ఉదయంలి నుండి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన ముందుగా ఉదయం

7.30 %--% తాడేపల్లిలోని ఉండవల్లి నివాసం నుంచి బయలుదేరనున్న మంత్రి నారా లోకేష్ గారు

10.00 %--% రోడ్డు మార్గం ద్వారా పశ్చిమ గోదావరి జిల్లా ఉండి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణానికి చేరిక

10.00 %-- 10.45 --% పూర్తిగా పునర్ నిర్మించిన 108 ఏళ్ల హైస్కూల్ భవనం ప్రారంభం

10.45 %-- 11.00 --% ఉండి నుంచి రోడ్డు మార్గంలో పశ్చిమ గోదావరి జిల్లా కాళ్ల మండలం పెద అమిరం గ్రామానికి చేరిక

11.00 %-- 11.40 --% దివంగత శ్రీ రతన్ టాటా విగ్రహం ఆవిష్కరణ

11.40 %-- 11.45 --% పెద అమిరం గ్రామం నుంచి భీమవరం మండలం చిన అమిరం గ్రామంలోని ఎస్ఆర్ కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణానికి చేరిక

11.45 %--% 12.30 - సమావేశానికి హాజరు

మధ్యాహ్నం

12.30 %-- 12.40 --% చిన అమిరం గ్రామం నుంచి పెద అమిరంలోని జువ్వలపాలెం రోడ్డుకు చేరిక

12.40 %--% 2.30 - డిప్యూటీ స్పీకర్ శ్రీ కె.రఘురామక ృష?ంరాజు నివాసం సందర్శన, అనంతరం ఉత్తమ కార్యకర్తలతో సమావేశం.

2.30 %-- 2.45 --% జువ్వలపాలెం రోడ్డు నుంచి భీమవరంలోని నరసయ్య అగ్రహారం, కుముదవల్లి రోడ్డులోని రఘుకుల టవర్స్ కు చేరిక



2.45 %-- 4.00 --% కేంద్ర మంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాస వర్మ నివాసం సందర్శన

4.00 %-- 6.30 --% రఘుకుల టవర్స్ నుంచి రోడ్డు మార్గం ద్వారా ఉండవల్లి నివాసానికి చేరిక.

# అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు ప్రజల సహకారం కీలకం





**ఏలూరు చీఫ్ బ్యూరో జనవరి 5 పల్లె వెలుగు**

ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై, ఆదివారం మహిళా అభయ రక్షక దళం గస్తీ నిర్వహించారు.

రైల్వే స్టేషన్ బస్ స్టాండ్ పబ్లిక్ ప్రదేశాలలో మహిళల బాలికల పట్ల ఆకతాయి వేధింపుల నివారణ

ప్రజలకు అత్యవసర సమయాలలో తక్షణ సహాయం కోసం డయల్ 112 ఉపయోగించవచ్చని వివరించారు. సైబర్ నేరాలకు గురైతే 1930 నంబర్కు ఫిర్యాదు చేయాలని సూచించారు. సెంట్రల్ సైబర్ సెల్ ద్వారా సమస్య పరిష్కారం పొందవచ్చని తెలిపారు. చుట్టుపక్కల అసాంఘిక కార్యకలాపాల సమాచారం 95550351100 నంబర్కు వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

సమాచారదారుల గోప్యతను కాపాడతామని హామీ ఇచ్చారు.

అసాంఘిక కార్యకలాపాల నిర్వహించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియ చేశారు.

**పిలుపునిచ్చారజి** అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు ప్రజల సహకారం కీలకమని తెలిపారు.

సమాజ శ్రేయస్సుకు అందరూ బాధ్యతతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలలో నమ్మకం పెంచి, సురక్షిత సమాజ నిర్మాణంలో మహిళా అభయ రక్షక దళం తమ బాధ్యతను నిర్వర్తించింది.





# సోమవారం మీకోసం - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక...



**తిరుపతి బ్యూరో జనవరి 5 పల్లె వెలుగు** జనవరి 06 వతేది సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించనున్నట్లు, ప్రజలు తమ స్థానిక సమస్యలపై అర్జీలు అందించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ గారు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.లి

గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపర్చాలని కమిషనర్ తెలిపారు.

## తిరుమల శ్రీవారి దర్శన టిక్కెట్లు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు తీసుకొని మోసము చేసిన ఇద్దరు వ్యక్తులు అరెస్టు




**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 5 పల్లె వెలుగు** తిరుమల రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ కి చెందిన కేసు లో దినేష్ఏ దినేష్ బాబు మరియు దొరై బాబుఏకార్తీక్ అనే ఇద్దరు ముద్దాయిల ను అరెస్టు చేయడమైనదిదినేష్ఏదినేష్ బాబు వయసు.27 సం.లు. గతములో కూడా మోసం చేసిన నేర చరిత్ర ఉంది, ఇతడి సొంత ఊరు ఎస్వీపురం వడమాలపేట మండలం, తిరుపతి జిల్లాదొరై బాబుఏ కార్తీక్, %గూస్త్రవ% 45 , సొంత ఊరు తిరుత్తణి తమిళనాడు, గత మూడు సంవత్సరాలుగా తిరుచానూరు లో ఒక ప్రైవేటు బార్ లో వెయిటర్ గా పని చేస్తున్నాడు, ఇతడు దినేష్ తో చేరి శ్రీవారి భక్తులకు దర్శనం పేరుతో డబ్బు తీసుకొని మోసం చేస్తారు,దినేష్ గతం లో వకుళమాత, జిఎంఆర్ సోమ సదన్ గెస్ట్ హౌస్ ల నందు పనిచేసినాడు, ఇతడు తరుచుగా బార్ కు వెళ్లి దొరై బాబు తో స్నేహం చేసి ఇద్దరు కలసి తిరుమల కు వచ్చే శ్రీవారి భక్తుల తో పరిచయాలు పెంచుకొని, శ్రీవారి బ్రేక్ దర్శనాలు, సేవలు చేయిస్తామని భక్తులను నమ్మించి వారి నుండి అధిక మొత్తములో డబ్బును ఫోన్ పే, గూగుల్ పే ద్వారా వేయించుకొని, ఫోన్ లను స్విచ్ ఆఫ్ చేస్తారు,దినేష్ మరియు డోరై బాబు లు ఫోన్ నెంబర్లు మార్చి కొత్త నెంబర్ల తో శ్రీవారి భక్తుల ను మోసం చేయడం వీరికి వెన్నతో పెట్టిన విద్య,కొంతమంది భక్తులు వీరి మాయ మాటలు నమ్మి సుదూర ప్రాంతాలనుండి శ్రీవారి దర్శనార్థం తిరుమల కు కుటుంబ సభ్యులతో వచ్చి చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.ఇటీవల హైదరాబాద్ కి చెందిన శ్రీవారి భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం చేయిస్తామని వారి నుండి సుమారు రూ%శ్రీశ్రీ% రెండు లక్షల రూపాయలు డబ్బు తీసుకొన్నారు, వారు మోసపోయామని తెలుసుకొని పోలీసు వారికి ఫిర్యాదు చేశారు,శ్రీవారి భక్తుల ను మోసం చేసి వచ్చిన డబ్బుతో జల్సాలు, విలాసాలు చేసి, చెడు వ్యసనాలకు డబ్బు ఖర్చు పెట్టి, డబ్బు ఇచ్చిన వారికి దొరకకుండా, దర్శనాలు చేయించకుండా మోసం చేసి తప్పించుకొని తిరుగుట వీరు అలవాటుగా మార్చుకున్నారు,

ఆదివారం ఈ మోసగాళ్లను తిరుమల టూ టౌన్ పోలీస్ వారు వలపన్ని ఒక పతకం ప్రకారం పట్టుకొని, వారి నేరాలను, నేరచరిత్ర ను బయటపెట్టి, వారి నుండి రెండు మొబైల్ ఫోన్ లు స్వాదీనం చేసుకోవడం జరిగింది.

**శ్రీవారి భక్తులకు పోలీసు వారి విన్నపము**

ఎవరైనా వ్యక్తులు టీటీడీ లో పని చేస్తున్నామని, తమకు చాలామంది అధికారులు, ప్రజాప్రతినిధులు తెలుసు అని చెప్పి డబ్బులు తీసుకొని శ్రీవారి దర్శనాలు, సేవలు చేయిస్తామని చెప్పే వారి పూర్వాపరాలు తెలుసుకోకుండా నమ్మి డబ్బు పోగొట్టు కొని మోసపోవద్దు

శ్రీవారి భక్తులు ఎవ్వరు కూడా దినేష్, దొరై బాబు లాంటి వారిని నమ్మి డబ్బులు పోగొట్టుకొని మోసపోవద్దని పోలీస్ వారి విజ్ఞప్తి,

తిరుమల శ్రీవారి దర్శనము నిమిత్తము సందేహాలను టిటిడి టోల్ ఫ్రీ నంబరు 1800-4254141 కు ఫోన్ చేసి కానీ, లేదా టీటీడీ అధికారిక %షవఎంఙవ ్నవఝుర్ష్ఘుఋఎం.ఖజూ.స్త్రశీజ.అఅ% ద్వారా కానీ నివ ృత్తి చేసుకోవాలని వెల్లడించారు. దినేష్, దొరై బాబు అనే ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించడమైనది

# జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర సన్నగిల్లుతోంది: సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాదులో ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు**

**హాజరైన సీఎం రేవంత్ రెడ్డి**

**ఏ రంగంలో ఎంత ఎత్తుకు ఎదిగినా సొంత భాషను మర్చిపోరాదని సూచన**

హైదరాబాదులో జరుగుతున్న ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ మహాసభలకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. దేశంలో హిందీ తర్వాత అత్యధికులు మాట్లాడే భాష తెలుగు అని పేర్కొన్నారు. తెలుగుభాష ఉనికిని, మనుగడను, మన సంప్రదాయాన్ని కోల్పోకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర సన్నగిల్లుతోందని, ఈ విషయంలో అందరూ ఆలోచించాలని అన్నారు. "గతంలో దేశ రాజకీయాల్లో ఎందరో తెలుగువారు క్రియాశీలకంగా వ్యవహరించారు. నీలం సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు, ఎన్టీఆర్, కాకా వెంకటస్వామి, జైపాల్ రెడ్డి, వెంకయ్యనాయుడు వంటి నేతలు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. రాజకీయం, సినీ, వాణిజ్య రంగాల్లో రాణించినప్పటికీ మన భాషను మర్చిపోరాదు. పరభాషా జ్ఞానం సంపాదిస్తే మంచిదే... కానీ సొంత భాషను గౌరవించాలి.

తెలుగు భాషను గౌరవించే క్రమంలో, ఇటీవల రైతు రుణమాఫీ జీవోను తెలుగులోనే ఇచ్చాం. అలాగే, న్యాయస్థానాల్లో తీర్పుల ప్రతులు తెలుగులో ఉంటే ఎంతోమందికి ఉపయుక్తంగా ఉంటుంది" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. "తెలంగాణ, ఏపీ... రెండు తెలుగు రాష్ట్రాలు అభివ ృద్ధిలో ప్రపంచంతో పోటీపడేలా ముందుకు వెళ్లాలి. తెలంగాణ రైజింగ్ నినాదంతో, అభివ ృద్ధి ప్రణాళికలతో తెలంగాణలో ముందుకు వెళు




తున్నాం. ప్రపంచంలో అత్యున్నత నగరంగా ఫ్యూచర్ సిటీని అభివ ృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. విదేశాల్లో స్థిరపడిన తెలుగువారు తెలంగాణలో పెట్టుబడులు పెట్టి, రాష్ట్ర అభివ ృద్ధికి సహకరించాలి. పెట్టుబడులతో వచ్చేవారికి సింగిల్ విండో అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని వివరించారు.

# మద్యం మత్తులో ఉరేసుకొని వ్యక్తి మృతి



**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 5 పల్లె వెలుగు**
ఉరి వేసుకుని భవన కార్మికుడు ఆత్మహత్య. తిరుపతి రూరల్, పేరూరు ఎన్టీఆర్ కాలనీలో ఘటన. మ ృతుడు కుప్పల నందకుమార్ (48) గా పోలీసులు గుర్తింపు. మద్యం మత్తులో మ ృతుడు తన తల్లి పై దాడికి దిగుతుండగా కూతురు మందలింపు. మత్తులో తాను నివాసం ఉన్న ఇంటిలో గడివేసుకుని ఆత్మహత్య. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి.... ఆత్మహత్యకు గల కారణాలపై విచారిస్తున్న తిరుపతి రూరల్ పోలీసులు.

# హైదరాబాద్ మినర్వా హెూటల్ లో భారీ అగ్నిప్రమాదం

**హిమాయత్ నగర్ లో ఉన్న మినర్వా హెూటల్ లో అగ్నిప్రమాదం**

**కిచెన్ లో ఎగసిపడిన మంటలు**

**పరుగులు తీసిన కస్టమర్లు, హెూటల్ సిబ్బంది**




హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని మినర్వా హెూటల్ లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. కిచెన్ లో మొదలైన మంటలు వేగంగా వ్యాపించడంతో కస్టమర్లు, హెూటల్ సిబ్బంది తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. హెూటల్ నుంచి బయటికి పరుగులు తీశారు.

అగ్నిప్రమాదం కారణంగా హెూటల్ పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగ అలముకుంది. దాంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అగ్నిప్రమాదంపై సమాచారం అందుకున్న ఫైర్ డిపార్ట్ మెంట్ సిబ్బంది మంటలు ఆర్పివేసేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది.

రాత్రి 8 గంటల సమయంలో మొదలైన మంటలు ఇప్పటికీ అదుపులోకి రాలేదని తెలుస్తోంది. నారాయణగూడ పోలీసులు ఈ ఘటనకు కారణాలు తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు

# సినిమా రంగానికి చెందిన వ్యక్తిగా సిగ్గుపడుతున్నా: హైందవ శంఖారావం సభలో అనంత శ్రీరామ్ వ్యాఖ్యలు




**విజయవాడలో హైందవ శంఖారావం సభ**

**కల్కి సినిమాలో కరు?డి పాత్రకు లేని గొప్పదనాన్ని ఆపాదించారన్న అనంత శ్రీరామ్**

**వినోదం కోసం వక్రీకరిస్తారా? అంటూ ఆగ్రహం**

విజయవాడ కేసరపల్లిలో వీహెచ్ పీ ఆధ్వర్యంలో లక్షలాది మందితో నిర్వహించిన హైందవ శంఖారావం ధార్మిక సభకు టాలీవుడ్ గీత రచయిత అనంత శ్రీరామ్ కూడా హాజరయ్యారు. ఈ సందరరేగా ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి. ఇటీవల వచ్చిన కల్కి చిత్రంలో కరు?డి పాత్రను వక్రీకరించడం చూసి సిగ్గుపడుతున్నానని అన్నారు.

"భారతీయ వాజ్మయానికి మహాభారతం, రామాయణం రెండు కళ్లు లాంటివి. కానీ అదే వ్యాస భారతాన్ని, వాల్మీకి రామాయణాన్ని వినోదం కోసం వక్రీకరించిన సందరాేలు కోకొల్లలు. గత కొన్ని సంవత్సరాల ముందు వచ్చిన సినిమాల నుంచి, నిన్న మొన్న విడుదలైన కల్కి చిత్రం వరకు కూడా... కరు?డి పాత్రకు అనవసరంగా ఆపాదించిన గొప్పదనాన్ని చూసి సినిమా రంగానికి చెందిన వ్యక్తిగా సిగ్గుపడుతున్నా. ఈ విషయాన్ని నిర్మొహమాటంగా చెబుతున్నాను. అది కూడా ఈ కృషా? జిల్లా గడ్డమీదే నిలబడి చెబుతున్నాను.

పొరపాటును పొరపాటు అని చెప్పకపోతే మనం హైందవ ధర్మంలో పుట్టినట్టు కాదు, హైందవ ధర్మాన్ని ఆచరించినట్టు కాదు... హిందువునని ప్రకటించుకోవడం కూడా వ్యర్థం. ద్రౌపది వలువలు తొలగించండి అని నిండు సభలో సలహా ఇచ్చిన కరు?డ్ని శూరుడు అంటే ఎవరైనా ఒప్పుకుంటారా? గంధర్వ సైన్యాన్ని చూసి ప్రాణమిత్రుడ్ని (దుర్యోధనుడ్ని) కూడా వదిలేసి ప్రాణభయంతో పరిగెత్తిన కరు?డ్ని వీరుడు, శూరుడు అంటే ఈ హైందవ సమాజం ఒప్పుకుంటుందా?

ఏదో దానంగా వచ్చిన రాజ్యంలో, దాన ధర్మాలు చేసినంత మాత్రాన కరు?డ్ని ధర్మరాజు అంతటి గొప్ప దాత అంటే మన హైందవ సమాజం ఒప్పుకుంటుందా? కల్కి సినిమాలో... అగ్నిదేవుడు ఇచ్చిన ధనుస్సు చేతబట్టిన అర్జునుడు కంటే, సూర్యుడు ఇచ్చిన ధనుస్సు చేతపట్టిన కరు?డు వీరుడంటే... యుద్ధంలో నెగ్గేది ధనుస్సా, ధర్మమా అని ప్రశ్నించకుండా మనం ఊరుకుంటామా?

ఒక్క భారతంలోనే కాదు... వాల్మీకి రామాయణంలో రాయి ఆడది అయినట్టు, రాళ్లను తేల్చి వారధి అయినట్టు, రాముడు లవకుశుల మధ్య యుద్ధం జరిగినట్టు... ఇలా చిత్రీకరణకు అందంగా ఉండడానికి ఎన్నో అభూతకల్పనలు, ఎన్నో వక్రీకరణలు చేశారు. మనం ఇలాగే ఊరుకుందామా?" అంటూ అనంత శ్రీరామ్ ఆవేశపూరితంగా ప్రసంగించారు.

**15 ఏళ్లుగా అతడికి నేను పాట రాయలేదు!**

అంతేగాకుండా, టాలీవుడ్ ఇండస్ట్రీలో తెర వెనుక అన్యమతస్తుల చేతిలో ఎదురైన అనుభవాల్లో ఒక అనుభవాన్ని మీతో పంచుకుంటాను అంటూ అనంత శ్రీరామ్ తన ప్రసంగం చివర్లో పేర్కొన్నారు.

"ఒక సినిమా పాట రాయడానికి నేను ఒక సంగీత దర్శకుడి వద్దకు వెళ్లాను. ఆ పాటలో బ్రహ్మాండ నాయకుడు అన్న హిందూ పదం ఉందని చెప్పి అతడు ఆ పాట చేయనన్నాడు. నువ్వు ఒక్క హిందూ పదం ఉందని పాట చేయనన్నావు కాబట్టి... జీవితాంతం, నువ్వు చేసిన ఏ పాటకీ నేను రాయను అని ప్రతిజ్ఞ చేశాను. 15 సంవత్సరాలుగా ఆ వ్యక్తికి నేను పాట రాయలేదు.

అలాగే హైందవ ధర్మాన్ని కించపరిచే సినిమాలు తీసే నిర్మాతలకు డబ్బులు రాకుండా చేయాలంటే ప్రభుత్వాల కంటే ముందు ప్రజలే ఆ సినిమాను తిరస్కరించాలి" అని అనంత శ్రీరామ్ పేర్కొన్నారు

# అమెరికాపై పంజా విసరనున్న 'ఈ దశాబ్దంలోనే అతి తీవ్ర మంచు తుపాను'




**భారీ మంచు తుపాను ముంగిట అమెరికా**

**వారం రోజుల పాటు తుపాను కొనసాగుతుందన్న వాతావరణ సంస్థలు**

**దాదాపు 6 కోట్ల మందిపై ప్రభావం**

**అమెరికాలోని పలు రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ**

అమెరికాపై భారీ మంచు తుపాను పంజా విసరనుందని వాతావరణ సంస్థలు అంచనా వేశాయి. ఇది ఈ దశాబ్దంలోనే అతి తీవ్ర మంచు తుపాను అని, దీని ప్రభావం 15 రాష్ట్రాలపై ఉంటుందని భావిస్తున్నారు. దాదాపు 6 కోట్ల మంది ప్రజలు ఈ ప్రమాదకర మంచు తుపాను బారినపడే అవకాశాలున్నట్టు అంచనా. దీని తీవ్రత వారం రోజుల పాటు ఉండొచ్చని ప్రైవేటు వాతావరణ సంస్థ ఆక్యువెదర్ వెల్లడించింది. 2011 తర్వాత అమెరికాలో ఇంతటి శీతల వాతావరణం ఏర్పడడం మళ్లీ ఇదే ప్రథమం అని పేర్కొంది. వాతావరణ సంస్థల హెచ్చరికలతో అమెరికాలోని పలు రాష్ట్రాలు అప్రమత్తం అయ్యాయి. కాన్సాస్, ఆర్కాన్సాస్, కెంటకీ, వర్జీనియా రాష్ట్రాల్లో ఇప్పటికే అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. మిసిసిపి, ఫ్లోరిడా, ఫిలడెలిారేయా మేరీల్యాండ్, వాషింగ్టన్, బాల్టిమోర్ ప్రభుత్వాలు కూడా మంచు తుపానుపై అప్రమత్తత ప్రకటించాయి. 25 సెంటిమీటర్ల మేర మంచు కురిసే అవకాశం ఉండడంతో రవాణాకు తీవ్ర అంతరాయం కలుగుతుందని వాతావరణ సంస్థలు తెలిపాయి. భారీ స్థాయిలో మంచు, వర్షం, అత్యంత కనిష' స్థాయికి ఉషో?గ్రతలు పడిపోతాయని వివరించాయి. ఈ మంచు తుపాను మధ్య అమెరికాలో మొదలవుతుందని, తూర్పు దిశగా పయనిస్తుందని అమెరికా జాతీయ వాతావరణ సంస్థ (ఎన్ డబ్ల్యూఎస్) వెల్లడించింది. మిస్సోరీ నుంచి సెంట్రల్ అట్లాంటిక్ వరకు విస్తరించి అత్యంత తీవ్ర మంచు తుపానుగా మారుతుందని పేర్కొంది

# రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామంటూ కోత పెట్టారు: బీజేపీ ఎంపీ లక్ష్మణ్

**కాంగ్రెస్ పాలనలో అన్నీ కోతలు, ఎగవేతలేనన్న లక్ష్మణ్**

**మాయ మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారని ఆగ్రహం**

**రైతు భరోసాలో కౌలు రైతుల ఊసేలేదని విమర్శలు**




తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్నీ కోతలు, ఎగవేతలేనంటూ బీజేపీ ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ ధ్వజమెత్తారు. రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామంటూ, అందులో కోత పెట్టారని ఆరోపించారు. మాయ మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలేనని, రైతు భరోసాలో కౌలు రైతుల ఊసేలేదని లక్ష్మణ్ విమర్శించారు. రైతుల డేటా మొత్తం అందుబాటులో ఉన్నప్పుడు, మళ్లీ సర్వేలు ఎందుకని కాంగ్రెస్ సర్కారును నిలదీశారు. కాంగ్రెస్ అంటేనే మోసానికి నిర్వచనం అని మరోసారి నిరూపితమైందని అన్నారు.


# రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామంటూ కోత పెట్టారు: బీజేపీ ఎంపీ లక్ష్మణ్

**కాంగ్రెస్ పాలనలో అన్నీ కోతలు, ఎగవేతలేనన్న లక్ష్మణ్**

**మాయ మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారని ఆగ్రహం**

**రైతు భరోసాలో కౌలు రైతుల ఊసేలేదని విమర్శలు**





తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్నీ కోతలు, ఎగవేతలేనంటూ బీజేపీ ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ ధ్వజమెత్తారు. రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామంటూ, అందులో కోత పెట్టారని ఆరోపించారు. మాయ మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలేనని, రైతు భరోసాలో కౌలు రైతుల ఊసేలేదని లక్ష్మణ్ విమర్శించారు. రైతుల డేటా మొత్తం అందుబాటులో ఉన్నప్పుడు, మళ్లీ సర్వేలు ఎందుకని కాంగ్రెస్ సర్కారును నిలదీశారు. కాంగ్రెస్ అంటేనే మోసానికి నిర్వచనం అని మరోసారి నిరూపితమైందని అన్నారు.

# బుద్దా వెంకన్న, బొండా ఉమలపై దాడి కేసు నిందితుడు తురకా కిశోర్ అరెస్ట్

**గత ప్రభుత్వ హయాంలో టీడీపీ నేతలు బుద్ధా వెంకన్న, బొండా ఉమలపై దాడి**

**మాచర్లలో దాడికి పాల్పడిన తురకా కిశోర్**

**కూటమి ప్రభుత్వం వచ్చాక అజ్ఞాతంలోకి వెళ్లిన కిశోర్**

**తాజాగా హైదరాబాదులో అరెస్ట్**




గత ప్రభుత్వ హయాంలో టీడీపీ నేతలు బుద్ధా వెంకన్న, బొండా ఉమలపై మాచర్లలో దాడి చేసిన వైసీపీ నేత తురకా కిశోర్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. తురకా కిశోర్... వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృషా?రెడ్డికి ప్రధాన అనుచరుడనే పేరుంది! గతంలో వైసీపీ ప్రభుత్వం అండ చూసుకుని కిశోర్ అనేక దౌర్జన్యాలకు, అక్రమాలకు పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి.

ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చాక అరెస్ట్ భయంతో తురకా కిశోర్ అజ్ఞాతంలోకి వెళ్లాడు. అయితే, అతడి కోసం గాలిస్తున్న పల్నాడు పోలీసులు తాజాగా హైదరాబాదులో అరెస్ట్ చేశారు. ఈ దాడి కేసులో గత ప్రభుత్వ హయాంలోనే తురక కిశోర్ ను అరెస్ట్ చేసినప్పటికీ, ఒక్కరోజు వ్యవధిలోనే అతడికి స్టేషన్ బెయిల్ ఇచ్చారు.



# ఆ ఒక్క తప్పుతో కెరీర్ నాశనం.. డివిలియర్స్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్




వరుస వైఫల్యాలతో విమర్శలు మూటగట్టుకుంటున్నాడు టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ. ఒకే తరహా బంతులకు వికెట్ అప్పగిస్తూ అందరికీ సాఫ్ట్ టార్గెట్‌గా మారాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో 9 ఇన్నింగ్స్‌ల్లో ఆఫ్ స్టంప్‌కు ఆవల వెళ్తున్న బంతుల్ని వెంటాడి ఔట్ అయ్యాడు. టెక్నిక్, ఫుట్ మూమెంట్‌లో మార్పులు చేసుకోకపోవడం, కాన్ఫిడేన్స్ దెబ్బతినడంతో అతడు భారీ స్కోర్లు బాదలేకపోతున్నాడు. దీంతో జట్టు మీద భారం పడుతోంది. టీమ్ సిరీస్ కోల్పోవడానికి బిగ్ రీజన్స్‌లో కోహ్లీ ఫెయిల్యూర్ కూడా ఒకటి. అందుకే అతడిపై ముప్పేట దాడి జరుగుతోంది. తాజాగా అతడిపై సౌతాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. కింగ్ చేజేతులా కెరీర్ నాశనం చేసుకుంటున్నాడని అన్నాడు. మైండ్ రీసెట్ చేసుకోకపోవడం, ప్రతి బంతిపై ఫోకస్ చేయలేక కష్టాలు కొనితెచ్చుకుంటున్నాడని చెప్పాడు.

**అదే బలం, అదే బలహీనత!**

'విరాట్ కోహ్లీ తన మైండ్‌ను రీసెట్ చేసుకోవాలి. ఏయే తప్పులు చేస్తున్నాడో గ్రహించి సరిదిద్దుకోవాలి. ఏ బౌలర్ బౌలింగ్ చేస్తున్నాడు అనేది మర్చిపోవాలి. బ్యాటర్లకు ప్రతి బాల్ ముఖ్యమే. సింగిల్ తర్వాత మళ్లీ రీసెట్ చేసుకుంటూనే ఉండాలి. ఒక బాల్ ఆడేసి.. తర్వాతి దానికి సిద్ధమవ్వాలి.

కోహ్లీకి యుద్ధం అంటే చాలా ఇష్టం. ఎవ్వరితో పోటీపడమన్నా రెడీ అయిపోతాడు. అయితే అదే అతడి బలం, అదే బలహీనతగానూ మారిపోయింది. ఆసీస్‌తో టెస్ట్ సిరీస్‌లో అతడు పలు గొడవలతో వార్తల్లోకి ఎక్కాడు. ఫామ్‌లో లేని టైమ్‌లో అనవసర ఫైట్స్‌లో తలదూర్చడం సరికాదు. అలాంటి వాటికి దూరంగా ఉండాలి. ప్రతి బాల్ మీద ఫోకస్ చేయాలి. అదే కోహ్లీ చేయలేకపోతున్నాడు. అతిగా ఇన్వాల్వ్ అవ్వడం కూడా అతడు చేస్తున్న మరో తప్పు' అని డివిలియర్స్ స్పష్టం చేశాడు.

## 12 మంది భార్యలు.. 102 మంది సంతానంతో ఏకంగా ఊరునే సృష్టించాడు

**మనవలు మనవరాళ్లతో కలిపి మొత్తం 795 మంది కుటుంబ సభ్యులు**

**రికార్డులకెక్కిన ఉగాండాలో వందలాది ఎకరాల ఆసామి**

**గంపెడు సంతానం కారణంగా కూలీలుగా మారిన వైనం**




ఉగాండాలో ఓ వ్యక్తి ఏకంగా తన కుటుంబ సభ్యులతో చిన్న గ్రామాన్నే సృష్టించాడు. పన్నెండు మందిని పెళ్లి చేసుకుని తనకున్న వందలాది ఎకరాల్లో తలో ఇల్లు నిర్మించి ఇచ్చాడు. భార్యల ద్వారా కలిగిన సంతానం పెరిగి పెద్దయ్యాక మిగతా స్థలంలో ఇల్లు కట్టుకున్నారు. దీంతో వందలాది ఎకరాల సాగు భూమి కాస్తా చిన్నపాటి గ్రామంగా మారిపోయింది. ఉగాండాలోని ఆ ఊరిపేరు ముకిజా.. ఆ ఊరు సృష్టికర్త పేరు మూసా హసహ్యా కసేరా. ప్రస్తుతం కసేరా వయసు 67 ఏళ్లు. ఆయనకు 12 మంది భార్యలు, వారి ద్వారా 102 మంది సంతానం. ఆ సంతానం ద్వారా 578 మంది మనవలు, మనవరాళ్లు. వీరందరినీ పోషించేందుకు, నివాసం ఉండడానికి కసేరాకు ఉన్న వ్యవసాయ భూమి కాస్తా కరిగిపోయింది. ఇప్పుడు ఆ కుటుంబ సభ్యుల సంఖ్య 795 కు చేరింది. కసేరా సంతానంలో అందరికన్నా చిన్న మనవడికి ఇప్పుడు ఐదేళ్లు. వందలాదిగా ఉన్న మనవలు, మనవరాళ్ల పేర్లు గుర్తుంచుకోలేక కసేరా ఓ రిజిస్టర్ మెయింటెయిన్ చేస్తున్నాడట. కసేరా కుటుంబ సభ్యులు ప్రస్తుతం చుట్టుపక్కల గ్రామాల్లో కూలీ పనులకు వెళుతున్నారు.

## ఆర్సీబీ బ్యాటర్ ఊచకోత.. ఈసారి కోహ్లీ టీమ్‌కు కప్ గ్యారెంటీ




ఆర్సీబీ జట్టు బ్యాటర్లకు పెట్టింది పేరు. ఇప్పటిదాకా ఐపీఎల్‌లో ఒక్కసారి కూడా ట్రోఫీ నెగ్గకపోయినా ఆ టీమ్ ప్లేయర్లు బ్యాటింగ్ విధ్వంసాల్లో ఎన్నోసార్లు వార్తల్లో నిలిచారు. మరోమారు ఆ టీమ్ బ్యాటర్ ఒకరు ఊచకోతతో అందరి దృష్టి ఆకర్షించాడు. అతడే టిమ్ డేవిడ్. బిగ్‌బాష్ లీగ్‌లో సంచలనం ఇన్నింగ్స్‌తో మెరిశాడీ పించ్ హిట్టర్. ఊచకోతకు నయా డెఫినిషన్ చెబుతూ విధ్వంసక బ్యాటింగ్‌తో అదరగొట్టాడు. ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఫోర్లు, సిక్సులతో స్టేడియాన్ని ముంచెత్తాడు. తనకు బౌలింగ్ చేయాలంటేనే భయపడేలా చేశాడు.

**సిక్సుల వర్షం**

అడిలైడ్ స్ట్రైకర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో టిమ్ డేవిడ్ రెచ్చిపోయి బ్యాటింగ్ చేశాడు. 28 బంతుల్లోనే 68 పరుగులు చేశాడు. ఇందులో 3 బౌండరీలతో పాటు 6 భారీ సిక్సులు ఉన్నాయి. 221 స్ట్రైక్ రేట్‌తో అతడి బ్యాటింగ్ సాగింది. దీన్ని బట్టే అతడు ఎంతలా చెలరేగాడో అర్థం చేసుకోవచ్చు. అతడి దెబ్బకు అడిలైడ్ సంధించిన 187 పరుగుల లక్ష్యం కూడా చిన్నబోయింది. ఈ టార్గెట్‌ను 8 బంతులు ఉండగానే హోబర్ట్ అందుకుంది. స్టన్నింగ్ నాక్‌తో అందర్నీ అలరించిన డేవిడ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. కాగా, ఇటీవల జరిగిన ఐపీఎల్-2025 మెగా ఆక్షన్‌లో ఆర్సీబీకి అమ్ముడుబోయాడు టిమ్ డేవిడ్. అతడి ఊపు చూస్తుంటే కోహ్లీ టీమ్‌కు ఈసారి కప్ అందించేలా ఉన్నాడని సోషల్ మీడియాలో నెటిజన్స్ అంటున్నారు.

## పాత గాయాన్ని మళ్లీ గెలికిన కోహ్లీ.. ఆసీస్‌కు ఆనందం లేకుండా చేశాడు




ఆస్ట్రేలియా జట్టు అనుకున్నది సాధించింది. 10 ఏళ్లుగా అందని ద్రాక్షగా ఉన్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కైవసం చేసుకుంది. 5 టెస్టుల ఈ సిరీస్‌ను 3-1తో గెలుచుకుంది. సిడ్నీ వేదికగా జరిగిన ఆఖరి మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో విజయఢంకా మోగించింది. ఏళ్ల నిరీక్షణకు తెరపడటంతో కంగారూ ఆటగాళ్లు ఫుల్లుగా సెలబ్రేట్ చేసుకున్నారు. ట్రోఫీని చేతబట్టి ఎంజాయ్ చేశారు. సాధించామంటూ సంబురాల్లో మునిగిపోయారు. అయితే సెలబ్రేషన్ మూడ్‌లో ఉన్న ఆసీస్‌ను రెచ్చగొట్టాడు టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ. పాత గాయాన్ని మళ్లీ గెలికాడు. ఆస్ట్రేలియాను టార్గెట్ చేసి ఏడిపించాడు. చేతులతో సిగ్నల్స్ ఇస్తూ వాళ్ల ఈగోను హర్ట్ చేశాడు. దీంతో సిరీస్ గెలిచినా ఆ టీమ్‌కు సంతోషం లేకుండా పోయింది. అసలు ఏమైంది? అనేది ఇప్పుడు చూద్దాం..

**మాయని మచ్చ!**

శాండ్‌పేపర్ స్కాండల్.. ఆస్ట్రేలియా జట్టు చరిత్రలో మాయని మచ్చగా మారిన వివాదంగా ఎప్పటికీ గుర్తుండిపోతుంది. దీన్ని మరోసారి గుర్తుచేశాడు కోహ్లీ. సిడ్నీ టెస్ట్ ఆసీస్ రెండో ఇన్నింగ్స్ సమయంలో 11వ ఓవర్‌లో విరాట్‌ను కంగారూ ఫ్యాన్స్ తెగ ఇబ్బంది పెట్టసాగారు. మ్యాచ్ తమదే.. భారత్ ఓడిపోతోందంటూ ఎగతాళి చేశారు. అంతే కోహ్లీ పట్టరాని కోపంతో సీరియస్ అయ్యాడు. శాండ్‌పేపర్ స్కాండల్‌ను వాళ్లకు గుర్తుచేస్తూ వెక్కిరించాడు. తన జేబులో ఎలాంటి శాండ్‌పేపర్ లేదంటూ కంగారూలకు ఇచ్చిపడేశాడు. దీంతో అసలు శాండ్‌పేపర్ స్కాండల్ ఏంటి? అంటూ తెలుసుకునే పనిలో పడ్డారు అభిమానులు.

**ఏంటీ శాండ్‌పేపర్ గేట్?**

2018లో క్రికెట్ ఆస్ట్రేలియాను శాండ్‌పేపర్ స్కాండల్ కుదిపేసింది. సౌతాఫ్రికాతో కేప్‌టౌన్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో స్టార్ బ్యాటర్లు స్టీవ్ స్మిత్, డేవిడ్ వార్నర్ శాండ్‌పేపర్‌తో అడ్డంగా బుక్కయ్యారు. బంతి మరింత స్వింగ్ అవ్వాలనే ఉద్దేశంతో ఈ ఇద్దరూ శాండ్‌పేపర్‌ను వాడారని తేలింది. బాల్ టాంపరింగ్‌కు పాల్పడ్డారనే నేరంపై ఈ ఇద్దర్నీ క్రికెట్ ఆస్ట్రేలియా కొన్నాళ్ల పాటు సస్పెండ్ చేసింది. స్మిత్ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇచ్చిన తర్వాత అతడ్ని ఫ్యాన్స్ తీవ్రంగా ట్రోల్ చేశారు. అయితే కోహ్లీ అతడికి మద్దుతగా నిలబడ్డాడు. కానీ ఇప్పుడు సిడ్నీ టెస్టులో పాత గాయాన్ని మళ్లీ రేపాడు. స్మిత్‌కు అప్పుడు సపోర్ట్‌గా ఉన్నోడు.. ఇప్పుడు తనను కంగారూ ఫ్యాన్స్ గెలకడంతో శాండ్‌పేపర్ ఉదంతాన్ని గుర్తుచేసి వాళ్లను ఏడిపించాడు. తన జేబులో శాండ్‌పేపర్ లేదని.. తాము మీలా కాదంటూ వాళ్లకు ఇచ్చిపడేశాడు



## పేరెంట్స్ ఆ విషయం మరవొద్దు.. సానియా మీర్జా ఇంట్రెస్టింగ్ కామెంట్స్



టెన్నిస్ లెజెండ్ సానియా మీర్జా స్పోర్ట్స్‌తో పాటు ఇతర విషయాల మీద కూడా తన అభిప్రాయాలను నిక్కచ్చిగా చెబుతూ ఉంటుంది. తాజాగా ఆమె పిల్లల గురించి మాట్లాడుతూ.. పేరెంట్స్‌కు కీలక సూచనలు చేసింది. చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన సీసా సంస్థ ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఒక అథ్లెట్‌గా, తల్లిగా పిల్లలకు ఏం కావాలి? వాళ్ల భవిష్యత్‌ను ఎలా తీర్చిదిద్దాలి? వాళ్ల కోసం ఎలాంటి వాతావరణాన్ని సృష్టించాలి? అనేది అర్థం చేసుకున్నా. సీసాలో పిల్లల కోసం ఆటపాటలతో పాటు ఫిట్‌నెస్, క్రియేటివిటీ లాంటివి ఇక్కడ భాగం చేయడం చాలా నచ్చిందని తెలిపింది.

**బంధం మరింత బలోపేతం**

పిల్లలతో పాటు పేరెంట్స్‌కు కూడా తాను సమాన గౌరవం ఇస్తానని సానియా మీర్జా పేర్కొంది. సీసా లాంటి చోట్లకు రావడం వల్ల పిల్లలు-తల్లిదండ్రుల మధ్య బంధం మరింత బలపడుతుందని చెప్పుకొచ్చింది. పిల్లలకు ఆటపాటలతో పాటు ఫిట్‌నెస్ మీద కూడా దృష్టి పెట్టడం నేర్పాలని వ్యాఖ్యానించింది. ఫిట్‌గా ఉంటే చిన్నారుల్లో విశ్వాసం, క్రమశిక్షణ పెరుగుతుందని వివరించింది. ఆ క్షణాన్ని ఎలా ఆస్వాదించడం, ఆ మూమెంట్‌లో బతకడం అనేవి నేర్చుకుంటారని సానియా తెలిపింది. పిల్లల ఫిట్‌నెస్‌ను మెరుగుపర్చడంపై పేరెంట్స్ పనిచేయాలని.. తమ శరీర దారుఢ్యాన్ని పెంచుకోవడం మీద కూడా ఫోకస్ చేయాలని సూచించింది. ఈ కార్యక్రమంలో సీసా ఫౌండర్ స్వాతి గునుపతి, మెగా డాటర్, ఈ సంస్థ కో-ఫౌండర్ శ్రీజ కొణిదెల కూడా పాల్గొన్నారు



## రోహిత్-కోహ్లీని బలిచేస్తున్నారు.. గంభీర్ తప్పులు కనిపించట్లేదా..




టీమిండియా రాత మారలేదు. మళ్లీ పరాజయమే మనల్ని పలకరించింది. ఓటమి పలకరించిందని అనడం కంటే మన జట్టే ఫెయిల్యూర్‌ను హగ్ చేసుకుందని అనాలేమో! అంత చెత్తగా ఆడింది టీమిండియా. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని 1-0తో గొప్పగా ఆరంభించిన మెన్ ఇన్ బ్లూ.. ఆఖరుకు వచ్చేసరికి 1-3తో ట్రోఫీని ఆస్ట్రేలియాకు అప్పగించింది. సిరీస్ ఆరంభంలో అన్నింటా బలంగా కనిపించిన జట్టు కాస్తా ఒక్కో మ్యాచ్ గడుస్తున్న కొద్దీ తేలిపోవడం స్టార్ట్ అయింది. బ్యాటింగ్‌లో దారుణమైన వైఫల్యంతో అవమానకర ఓటములు కొనితెచ్చుకుంది. దీంతో భారత్‌పై అన్ని వైపుల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ తరుణంలో లెజెండ్ సునీల్ గవాస్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తప్పించుకోవాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నాడు.

**బాధ్యత తీసుకోవాల్సిందే!**

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా ఆటగాళ్లు చెత్తాటతో తీవ్రంగా నిరాశపర్చారని అన్నాడు గవాస్కర్. ముఖ్యంగా బ్యాటింగ్ విభాగం కొలాప్స్ జట్టును అగాథంలోకి నెట్టేసిందన్నాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శుబ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్ ఫెయిల్యూర్ టీమ్‌ను కోలుకోలేని విధంగా దెబ్బతీసిందన్నాడు. అయితే ఈ ఓటములకు ప్లేయర్లను మాత్రమే బద్నాం చేయడం సరికాదన్నాడు. దీనికి భారత టీమ్ మేనేజ్‌మెంట్, గౌతం గంభీర్ నేతృత్వంలోని కోచింగ్ స్టాఫ్ కూడా బాధ్యత తీసుకోవాలని చురకలు అంటించాడు. బ్యాటర్లు వరుసబెట్టి ఫెయిల్ అవుతుంటే కోచ్‌లు ఏం చేస్తున్నారని మండిపడ్డాడు. బ్యాటింగ్ కోచ్ అసలు ఏం చేస్తున్నాడో అర్థం కావట్లేదని దుయ్యబట్టాడు.

**కోచ్‌ల తప్పు లేదా?**

'గత కొన్ని మ్యాచుల నుంచి టీమిండియా బ్యాటింగ్ ఫెయిల్యూర్ కొనసాగుతోంది. న్యూజిలాండ్‌తో టెస్టులో 45 పరుగులకే జట్టు ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా సిరీస్‌లోనూ భారత బ్యాటింగ్ విభాగం పూర్తిగా తడబడుతూ వచ్చింది. మన టీమ్ బ్యాటింగ్‌లో దమ్ము లేదు. అందుకే బ్యాటింగ్ కోచ్‌ను ప్రశ్నించాల్సిన టైమ్ వచ్చింది. భారత బ్యాటర్లలో ఇంప్రూవ్‌మెంట్ ఎందుకు కనిపించడం లేదు? బ్యాటర్లు పదే పదే ఫెయిల్ అవుతుంటే కోచింగ్ స్టాఫ్ ఏం చేస్తున్నట్లు? వాళ్ల తప్పుల్ని, టెక్నిక్‌ను సరిదిద్దాలి కదా? రాబోయే సిరీస్‌ల్లో ఏయే ఆటగాళ్లను తీసేయాలనే చర్చతో పాటు కోచింగ్ స్టాఫ్‌లో ఎవర్ని తొలగించాలో కూడా ఆలోచించడం మంచిది' అని గవాస్కర్ స్పష్టం చేశాడు. ఇంగ్లండ్‌తో 5 టెస్టుల సిరీస్ కల్లా దీనిపై ఏదో ఒక నిర?యం తీసుకోవడం బెటర్ అని పేర్కొన్నాడు. త్రో డౌన్స్‌తో బ్యాటర్లు మెరుగవ్వరని.. టెక్నిక్‌ను ఇంప్రూవ్ చేస్తే తప్ప రిజల్ట్ మారదన్నాడు.

Editer :M Mahesh Babu, Sai Aishwaryam Apartment,Near Bharatha Matha Temple B block,Flat no 105, Tekke,Nandyal- (Dist)AP Pin.code:518501 Cell No: 9849499960 9059696959